Regd No. M.1118.

12 పేజీలు-2 అణాలు

డి. డి. మ లా మ్.

బట్టకు మరకగాడు. ఈ పశమనము నిచ్చును దద్దుర్లు,గజ్జి,చిడుము, తామరలకు దివ్యౌషధము డబ్బీ 1-కి పెద్దది 8 అణాలు, చిన్నది 4 అణాలు, సోల్ ఏజంట్లు

మహాత్మా & కంపెనీ

జోడాసంకూ, కలకత్తా. ఫోన్: బి. బి. 4101

డిస్ట్రిబ్యూటర్లు: రాజా మెడికల్ స్టోర్సు,

విజయనగరం సిటీ. వైజాగ్ జిల్లా

ఆంధ్రపత్రిక

Founder: K. NAGESWARA ROW

SUNDAY EDITION.

Vol. 36. ANDHRA PATRIKA, MADRAS. 9th OCTOBER 1949 No. 186

శ్రీ ప్రకాశ ఆటో మోబైల్సు,

గాంధినగరం, ఆంధ్రరత్నరోడ్డు, విజయవాడ.

మెసర్సు యూనియన్ కో. (మోటార్సు) లిమిటెడ్‌వారి తరపున స్టేట్ గుంటూరు. పెద్ద గోదావరిజిల్లాలకు ఏజంట్లుగా నియమింపబడితిమని చెప్పుటకు సంతసించుచున్నాము. మా వద్ద స్టాండర్డువాన్‌గార్డు, పులీస్లీ, ట్రాంపుకార్లన్నూ బి. యస్ ఎ. మోటారుసైకిళ్లు మారిస్ కమర్షియల్, పెట్రోలు, డీజిలు, చేసెసు దొరకును.

కాశ్మీరుపై పండిట్ నెహ్రూతో బ్రిటిష్ ప్రధాని అట్లీ చర్చలు

సోదరాబాద్ కాంగ్రెస్ ఎన్నికల్లో దౌర్జన్యం

స్వామీ రామానందతీర్థా ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 6: హైదరాబాద్ సంస్థానం సర్వత్రా కాంగ్రెసు ప్రతినిధుల యెన్నికలు జరుగుతున్నయ్. ఈసందర్భంలో పోటీదారుల వారి మధ్య చెలరేగిన సంఘర్షణలవల్ల ఈ ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుచేయవలసివచ్చింది. ఈసంఘర్షణలను ఖండించుతూ, సంస్థాన కాంగ్రెసు అధ్యక్షులు స్వామీ రామానందతీర్థా ఈరోజు ఇలా ప్రకటించారు.

'వ్యక్తులనుమతికూటలు పూట్లాడటం, దూర్భాషలాడటం, భయపెట్టడం, ఈరకం చర్యలు గౌరవనీయులైనవారు చేయదగిన విధాలు. కడచినకొలదిదినాలుగా జరిగిన సంఘటనలు సంస్థాన కాంగ్రెస్ గౌరవమర్యాదలకు తగినట్టుగాలేవు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా చూడాలని కాంగ్రెస్‌లోని అన్ని వర్గాల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజలు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఇష్టంవచ్చిన వారికి వోటుచేసుకోగల పావకాశంకలుగుతుందని ఆశించుతున్నాను. మన చెప్పుచేతల్లో మర్యాదగల పద్ధతిని ప్రవర్తించకపోయినట్లయితే, మనం మన బాధ్యతలు తప్పిన వారమవుతాం.'

ఇంగ్లండ్‌లో భారత ప్రధానమంత్రి కార్యక్రమం

మారకంవిలువమార్పులనుగురించి సర్ స్టాఫర్డ్ క్రిప్సుతో సంప్రతింపులు

లండన్, అక్టోబరు 8: భారత ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ సాయంత్రం ఇక్కడికి వస్తున్నారు. నేడుదయం వారు కైరోనుండి సోదరి కృష్ణహాతీసింగ్‌తో బయల్దేరారు. నెహ్రూ కుమార్తె ఇందిరాగాంధి ఇదివరకే ఇక్కడికివచ్చి ఉండెను.

పండిట్ నెహ్రూ ఇక్కడ మూడు రోజులు ఉంటారు. సోమవారం బ్రిటిష్ ప్రధాని అట్లీని కలుసుకోగలరు. ఈ సమావేశంలో ప్రధానమంత్రు లిరువురూ కాశ్మీర్ వ్యవహారాన్ని చర్చిస్తారని తెలుస్తున్నది. బ్రిటిష్ ఖజానామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్సును కలుసుకొని మారకం విలువల తగ్గింపు వ్యవహారాలను చర్చిస్తారనికూడ తెలుస్తున్నది.

కైరో, అక్టోబరు 8. నేటి ఉదయం పండిట్ నెహ్రూ కైరోనుంచి జినీవాకు బయలుదేరారు. ఆయన వెంట ఆయన సోదరి శ్రీమతి కృష్ణాహఠీసింగ్, ఆమె కుమారు లిరువురు వున్నారు ఆమె అమెరికాలో ఉపన్యాసాలివ్వబోతున్నారు.

పండిట్ నెహ్రూ ప్రయాణం చేస్తున్న ఎయిర్ ఇండియావారి కాన్‌స్టలేషన్ విమానం కైరోకు అనుకున్న దానికి 2 గంటలు ముందుగానే వచ్చిందిగాని జినీవాలో మంచు దట్టంగా వుండడంవల్ల అది విచ్చిపోవడానికై ఇక్కడ 2 లుకు గంటలు నిలిచిపోయింది.

కైరోనుండి పండిట్ నెహ్రూ ప్రయాణం

బ్రిటను వెళ్లి అక్కడనుండి అమెరికా పోతున్న పండిట్ నెహ్రూ నిన్నరాత్రి కైరో చేరారు.

అధ్యక్షుడు ట్రూమన్ స్వంత విమానం "ఇండిపెండెన్స్" పండిట్ నెహ్రూను అమెరికా చేర్చడానికి నేటి సాయంకాలం లండనుకు పోతున్నట్టు వాషింగ్టనులో నేడు ప్రకటించబడింది.

లోగడ ప్రకటించినట్లు పండిట్ నెహ్రూ అక్టోబరు 21న అమెరికా సైనిక కళాశాలను దర్శించడానికి బదులు బోస్టనులో గడుపుతారట. హార్వర్డు మొదలుగాగల అనేక ముఖ్య విశ్వవిద్యాలయాలకు స్థావరమైన బోస్టను నగరం నెహ్రూకు ఆతిథ్యం ఇవ్వగోరుతున్నది. అందుచేత నెహ్రూ వెస్టు పాయింటులో గల సైనిక కళాశాలను చూడడం మానేస్తున్నారు. దీనికి గాను మరొకరోజు ప్రత్యేకించడానికి అవకాశం లేదట.

తూర్పుజర్మనీలో సోవియట్ ప్రభుత్వ స్థాపన

ఆక్రమణ చట్టాలు రద్దుకావాలని ప్రజాసమితి తీర్మానం

బెర్లిన్, అక్టోబరు 7: ఇవ్వాళ్ల మధ్యాహ్నం సోవియట్ రష్యా ప్రోద్బలంతో తూర్పు జర్మన్ రాజ్యం ఒకటి అవతరించింది.

ఇంతవరకు సోవియట్ ఆక్రమిత జర్మన్ ప్రాంతంలో పీపుల్సు కౌన్సిల్‌గా వ్యవహరిస్తూన్న వ్యవస్థ తూర్పు జర్మనీ కొత్త పార్లమెంటులో దిగువ శాసనసభగా ప్రకటించబడింది.

ప్రఖ్యాత జర్మన్ కమ్యూనిస్టు నాయకుడు హెర్‌పీక్ హెల్మ్ పీక్ తూర్పు జర్మనీ అధ్యక్షుడు కావచ్చునని అనుకుంటున్నారు.

తూర్పుజర్మనీ కొత్త పార్లమెంటు నేడు పూర్వం గోరింగ్ విమానశాఖ కార్యాలయంలో సమావేశమైంది. ఈ సమావేశంలో మాట్లాడుతూ హెర్‌పీక్ జర్మనీ ఇకముందు ఏ దేశంమీద కూడా ధ్వజ మెత్తదని స్పష్టంగా ప్రకటించారు. పీపుల్సు కౌన్సిల్ కొత్త తయారుచేసిన ఒక నిబేదికను కూడా ఆయన ఈ సందర్భంలో చదివారు. అందులో వున్న అంశాలు ఇవి.

(1) ఆక్రమణ శాసనావళి, యుద్ధశాసనావళి రద్దు కావాలి. (2) శాంతి సమాధానం త్వరలో జరగాలి. విదేశీ సైన్యాలు ఉపసంహరింపబడాలి. (3) అట్లాంటిక్ ఒడంబడిక, యూరోపియన్ యూనియన్ రద్దయిపోవాలి, (4) బెర్లిన్ రాజధానిగా సంయుక్తజర్మనీ ఏర్పడాలి.

తరువాత ఒక ఉపన్యాసంలో ఓడర్-నీస్ పరిహద్దును తూర్పు జర్మనీ గౌరవిస్తుందని హెర్‌పీక్ జెల్లడిచేశారు.

తూర్పు జర్మనీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతోపాటు బెర్లిన్‌లో వున్న సోవియట్ సైన్యాలు తరలిపోవడం ప్రారంభించాయి. తూర్పు యూరపు రాజ్యాలలో జెకోస్లావేకియా పశ్చిమ జర్మనీ రాజ్యావతరణపట్ల అభ్యంతరాన్ని తెలియజేస్తూ బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలకు ఉత్తరాలు అందజేసింది. జెకోస్లావేకియా మార్గాన్నే ఇతర కామిన్‌ఫారం రాజ్యాలుగూడా అనుసరిస్తాయని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. తూర్పు జర్మనీరాజ్యాన్ని గుర్తించడానికి ఈ చర్య అవతారికవంటిది కావచ్చునని గూడా వీరు అంటున్నారు.

ఈ నెలాఖరువరకూ రోజుకు పదివేలతులాల బంగారం అమ్మకం

రిజర్వు బ్యాంకు నిర్ణయం: బొంబయి మార్కెట్‌లో బంగారంధర తగ్గినసూచన

బొంబాయి, అక్టోబరు 7: రిజర్వు బ్యాంకువారు సోమవారం నాడు 10,000 తులాల బంగారాన్ని, 200 వందల వెండి కడ్డీలను అమ్మజూపి అందునిమిత్తమై బెండర్లను ఆహ్వానించింది.

ఇంతకుపూర్వం రిజర్వుబ్యాంకు ఇట్లా బంగారాన్ని 1945 లో అమ్మింది. 1945 ఆగస్టు 15 నుంచి అటువంటి అమ్మకాలను ఆపు చేసింది. అప్పుడు బంగారం తులం కి 72 రూపాయల 11 అణాలు వుండేది.

ఇప్పుడు ఈ అమ్మకం అక్టోబరునెల చివరిదాకా సాగుతుంది. ఆ తరువాత రిజర్వుబ్యాంకు ఎంత బంగారాన్ని అమ్మకానికి పెట్టేదీ తరువాతగాని ప్రకటితం కాదు.

రిజర్వుబ్యాంకు ఇప్పుడు బంగారాన్ని గూడా అమ్మకానికి పెడుతున్నది. గనుక మామూలుగా అమ్మజూపే 400 వెండి కడ్డీలను 2వందలకు తగ్గించింది.

ఇండియాలో బంగారాన్ని తక్కువగా వున్నందువల్లనూ, ఇతర దేశాలనుంచి బంగారం ఇండియాకు దిగుమతికాకపోవడంచేతనూ మార్కెట్లలోని బంగారం ధర రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రపంచంలో అన్నిచోట్ల బంగారంధరకన్నా ఇండియాలో దానిధర రెట్టింపుగావుంది. అందువల్ల ఇరుగుపొరుగు దేశాలనుంచి దొంగచాటుగా బంగారాన్ని తీసుకువచ్చి ఇండియాలోఅమ్ముకుంటూవుండటంకొందరికి పరిపాటి. అయిపోయిందికాని అది అట్టే కాలం సాగిందిలేదు. కష్టమ్సు ఉద్యోగులు ఇటువంటి బంగారాన్ని చాలా పకడ్బందీగాని రిజర్వుబ్యాంకు పరం చేసారు. వారు దాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడుతున్నారు.

ఇప్పుడు అమ్మకానికి పెట్టిన బంగారం హైద్రాబాదు సంస్థానానికి చెందదన్న అభిప్రాయం ఇంకోటివున్నది. ఏది ఎట్లావున్నా ఇప్పుడు బంగారాన్ని అమ్మజూపడం ఆంతమంచిదికాదనే విపణివర్తకులు భావిస్తున్నారు. కొంతమంది మంచిదేనంటున్నారు.

ఇప్పుడు బంగారాన్ని అమ్మకానికి పెట్టడం మంచిదే అవాళ్ళవాదం ఇది. దేశంలో ద్రవ్యోల్బణస్థితి ఇంకాపూర్తిగా తగ్గలేదు కాబట్టి, ఇటువంటి అమ్మకాలవల్ల దాన్ని అరికట్టే సావకాశం

(2వ పేజీ చూడుడు)

ఆటంపరిశోధనలో రష్యా పశ్చిమరాజ్యాలను మించవచ్చు

డా॥ ఇన్‌ఫెల్డ్ అభిప్రాయం

టొరొంటో (కెనడా), అక్టోబర్ 7: ఇప్పటికీ ఆటంబాంబు రహస్యాన్ని గ్రహించిన రష్యా ఆపరిశోధనలో పశ్చిమరాజ్యాలకంటే మించి పోవచ్చునని టొరొంటో విశ్వవిద్యాలయ గణితశాస్త్రజ్ఞుడూ, ప్రొ॥ ఐన్‌స్టయిన్ సహచరుడూ అయిన ప్రొ॥ లియోపాల్డ్ ఇన్‌ఫెల్డు నేడిక్కడ తన అభిప్రాయంవెలిబుచ్చాడు. మూడేళ్ళలో రష్యాఆటంబాంబును సాధించగలదని ఈయన 1948లో చెప్పివున్నాడు.

పది సం॥లలో ఉత్తర అమెరికా అణుశక్తిని పరిక్రమలలో విశేషంగా ఉపయోగించ కలుగుతుందని ఆయన అభిప్రాయపడినాడు. అమెరికా, రష్యాలకు అటంశక్తి విషయమై పోటీలు పడేది యుద్ధోపయోగాలను కనుక్కునే విషయంలో కాదనీ, ఆర్థిక,పారిశ్రామిక రంగాల్లో దానిని ఉపయోగించటంలో నేననీ ఆయన అన్నాడు.

ఆటంబాంబులనుంచి రక్షించుకొనటానికి ఒక్కటే సాధనం ఉన్నది. అది యుద్ధానికి పోకుండా ఉండటమే" అని ప్రొ॥ ఇన్‌ఫెల్డ్ ప్రకటించాడు.

"1945లో అమెరికన్ ఆటంబాంబు పేలిన తరువాత ఆటంవిచ్ఛేదక మార్గాలు చాల అభివృద్ధి అయినవి. 84 పేలటన్నుల క్విన్‌మేరీ కాశ్మీరుదాటి అమర్చటానికి సాధ్యమైనంత సంక్షిప్తంగా అణువిచ్ఛేదక యంత్రాలను సెలబొల్పవచ్చును.

రష్యన్లు ఆటంబాబు సాధించగలరని నేను చెప్పానంటే దానికి కారణం నేను వారికి శక్తి పూజార్థాలను మిగిలినవారికి తెలుపక నేయక పోవటమే. ప్రస్తుతం వారి పరిజ్ఞానం మనకన్నా తక్కువే అయినప్పటికీ మనని మించే అవకాశం కూడా ఉన్నది." అని ఆయన వివరించాడు.

ఆహారపదార్థముల, కట్టుగుడ్డల ధరలో పదోవంతు తగ్గింపు

రాష్ట్రప్రభుత్వాలతో కేంద్రప్రభుత్వ సమాలోచన

ఢిల్లీలో ఆహారమంత్రుల సమావేశం: చర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7: అన్నవస్త్రాల ధరలు నూటికి 10 వంతులు చొప్పున తగ్గించటానికి, ప్రభుత్వం ఆలోచించుతున్నదనీ, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సలహా చేస్తున్నది, వచ్చే ఆహార మంత్రుల సమావేశం ఈ విషయం చర్చకు రావచ్చు. ఆహార మంత్రుల సమావేశం, ఢిల్లీలో, రేపటినుంచీ ప్రారంభమై రెండు రోజులపాటు జరుగుతుంది.

ఈసమావేశంలో రెండు ప్రధాన విషయాలు చర్చించుతారు. మొదటిది ఆహార ధాన్యాలధరల తగ్గించటం, రెండవది,ధాన్య సేకరణను అభివృద్ధిచేసి దిగుమతుల తగ్గించటం.

అన్ని సంస్థానాల ఆహార మంత్రులూ అన్నిరాష్ట్రాల ఆహారమంత్రులూ, ఈ సమావేశంలో పాల్గొంటారు. కేంద్రాధిపత్యంలో వున్నప్రాంతాలకు కూడా తగిన ప్రాతినిధ్యముంటుంది. ఆహారశాఖ ఉద్యోగులుకూడా పాల్గొంటారు.

సమావేశం జరిగినవెంటనే ఆహార ధాన్యాలు ధర తగ్గుతాయనుకుంటున్నారు. రెండు విధానాలు అమలుజరిపితే, ఈకార్యాన్ని రెండుదినాల్లో సాధించవచ్చునట: (1) ధాన్యసేకరణ ధరలను తగ్గించటం, (2) పైత్రాకమిటీవారు లోగడ సూచించినట్టుగా సేకరణఖర్చులు తగ్గించటం వచ్చేసంవత్సరంలో ధాన్యందిగుమతులను, వీలైనంత కనిష్టావధికితగ్గించే విషయమై ఆహారమంత్రులు ఈసమావేశంలో తీవ్రంగా ఆలోచించుతారు. ఇంతవరకు ఈ సంవత్సరం సెప్టెంబరు నెలాఖరునకు ప్రభుత్వం విదేశాలనుంచి 32, 85, 000 టన్నుల ఆహారధాన్యందిగుమతి చేసుకున్నది.

మొదట దిగుమతి చేసుకుందామనుకున్న మొత్తం, 36,00,000 టన్నులు. కడచిన నవంబర్ లో రాష్ట్రాలు తమకు 60, 00, 000 టన్నులధాన్యం కావాలని కోరినై. కాని కేంద్రప్రభుత్వం ఇంతమొత్తం అవసరమని నిర్ణయించి 38, 00, 000 టన్నులకు తగ్గించివేసింది సెప్టెంబర్ మాసమధ్యంవరకూ సుమారు 35, 00 000 టన్నులధాన్య సేకరణ జరిగింది.

ఆర్. ఏ.ఎఫ్. వింగ్ కమాండర్‌పై కాశ్మీరుప్రభుత్వం ఆంక్ష

న్యూఢిల్లీ, అక్టోబరు 7: ప్రస్తుతం కరాచీలోపనిచేస్తున్న, డబ్లియూ హెచ్. స్మిత్, ఆర్. ఏ. యఫ్ వింగ్ కమాండర్ ఒకరు యీమధ్య, పరిమైన అనుమతిపత్రం లేకుండా, కాశ్మీర్ కమిషన్ కాలూకు విమానంలో, రావల్పిండి నుంచి (పాకిస్థాన్) బయలుదేరి శ్రీనగరకు వెళ్లాడు అందుచేత కాశ్మీర్ ప్రభుత్వం యీయనను కాశ్మీర్ సంస్థానం విడిచి బయటికి పోగూడదని ఉత్తరవు చేసింది.

ప్రస్తుతం ఢిల్లీలో వున్న కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా, ఈయనమీదవున్న ఆంక్షను తొలగించి, ఆయన భారతదేశానికి ప్రయాణంచేయటానికి అనుమతి నివ్వవలసిందిగా తన ప్రభుత్వానికి సిఫారసు చేశారు.

బ్రిటిష్ మంత్రుల తో సంప్రతింపులు

లండన్, అక్టోబరు 7:—చరిత్రాత్మకమైన కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం జరిగిన తరువాత సర్గ్లాడ్ సెలలకు తిరిగి భారత ప్రధాని పండిట్ నెహ్రూ, రేపు మధ్యాహ్నం లండన్ చేరుకుంటున్నారు.

పండిట్ నెహ్రూ ఇప్పుడు లండన్ రావడానికి ఒక ప్రత్యేకమైన కారణం ఏమీలేదు. అందువల్ల సభలు, సన్నాహాలు అటువంటి ఏర్పాట్లేమీ లేవు అయినా ఆయన లండన్‌లో వుంటే మూడురోజులు

(2వ పేజీ చూడుడు)

మారకంవిలువ మారినదేశాల్లో జీవితవ్యయం పెరిగే అవకాశం

ఐక్యరాజ్యసమితి ఆర్థికప్రవీణుల హెచ్చరిక

లండన్, అక్టోబరు 7: "తమ కరెన్సీల విలువను తగ్గించిన దేశాల్లో రాబోయే నెలలో జీవనవ్యయం పెరిగిపోయి, అసలు జీతాలు తగ్గిపోయే ప్రమాదం ఉన్నది ఈ ప్రమాదం అమెరికా మొదలైన డాలర్ ప్రాంతాలనుంచి ఆహారం మొదలైన అవసర పదార్థాలను దిగుమతి చేసుకునే దేశాలలో మరీ ఎక్కువగా ఉంటుంది." అని ఐక్యరాజ్యసమితి ఆర్థిక నిపుణులు ఒక నిబేదికలో హెచ్చరించారు ఈ నిబేదిక నిన్నరాత్రి జెనీవాలో కెలువ రచబడినది.

తమ ద్రవ్యాల మారకపు రేటులను తగ్గించటంవల్ల తమ ఆర్థిక పరిస్థితులు రేలికపడగలవని అనుకుంటున్న ఆర్థిక క్షేత్రలకు ఇది ఆశనిఘాతంవలె తగులుతుందని ఇక్కడ భావించపడుతున్నది. (యు. ప్రె.)

ఈ మాసాంతాన హైదరాబాద్ మిలిటరీగవర్నర్ పదవినుండి మేజర్ జనరల్ చౌదరీ విరమణ

బొంబయి, అక్టోబరు 7: ప్రస్తుతం హైదరాబాదు మిలిటరీ గవర్నరుగా ఉన్న మేజర్ జనరల్ చౌదరీ ఈమాసాంతాన ఆ పదవిని వదలి సైన్యంలో వేరొక ఉద్యోగాన్ని స్వీకరింపనున్నారని తెలుస్తున్నది. హైదరాబాదు సంస్థానములో శాంతిభద్రతల స్థితి చాలా తృప్తికరంగా వృద్ధిఅయిన కారణంగా మేజర్ జనరల్ చౌదరీని అక్కడ్నుండి రప్పించి వేరొక సైనికోద్యోగమును ఇవ్వడం జరిగినట్లు కూడా తెలుస్తున్నది.

వీరి తరువాత హైదరాబాదు సంస్థాన గవర్నరుగా ఎవర్ని నియమించడం అనే విషయాన్ని భారత ప్రభుత్వ, సంస్థానశాఖ విచారించుతూ ఉన్నట్లు కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కరియప్ప, చౌదరి సంప్రదింపులు

సికంద్రాబాద్, అక్టోబరు 8: భారత సర్వసేనాని జనరల్ కరియప్పతో సంప్రదింపులు జరుపుటకుగాను హైద్రాబాద్ మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరీ నేటి ఉదయం పూనా వెళ్లెను.

మేజర్ జనరల్ చౌధరీ ఈనెల చివరకు హైద్రాబాదువదలి తిరిగి సైన్యంలో చేరుటకు వెళ్లునని బొంబాయినుండివచ్చిన వార్త ధృవపడలేదు. "అటువంటి సమాచారము మాకేమీ రాలేదు" అని చౌధరీ ఆంతరంగిక సిబ్బందిని వారు నేటి ఉదయం యు. పి. ఐ. విలేఖరితో అన్నారు.

కాస్సెల్స్

కొన్నారంటే

శ్రేష్ఠరకం కొన్నట్టే

కాస్సెల్స్ పంజా రకాలలో కాస్సెల్స్, ఆనంద్ మరియు లక్కీ-ఎ. సి. ఆడాద్.—డి సి. రకాలు ఉన్నవి.

డైరెక్టరేట్ జనరల్, ఇండస్ట్రీస్ మరియు సప్లైవారు ఆమోదించినవి. బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్‌లకు తయారు చేయబడినవి. 2 వంటలకు పూచీగలవి.

మ్యాట్‌వెల్ ఎలక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్, మేనేజింగ్ ఏజెంట్లు. కాస్సెల్స్ లిమిటెడ్, సర్కిలుండి, థర్డ్ స్ట్రీట్ కలకత్తా, బొంబాయి; లమ్మకపు ఏర్పాట్లు ఇండియా అంతటా గలవు.

1895 నుండి.

నగలవర్తకులు

సురజ్‌మల్స్

నేతాజీరోడ్ మదరాసు

గంటల పంచాంగం

విరోధి సం॥ ఆశ్వయుజ బ ద్వితీయ
1949 సం॥ అక్టో॥ 9 ఆదివారం
అ॥ ద్వితీయ ప 1-38 శిష్ట ఉ 7-4
వ స్నా 5-51 ల 7-39.కు.
బ॥తృతీయ అక్టో॥ 10 సోమవారం
పో॥ తృతీయ ప 4-2 భర 10-2
వ రా 11-23ల1-10 కు.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ ఆశ్వయుజ బ॥ద్వితీయ
ఆదివారం

ధాన్యం ధరలు

వ్యవసాయమే ప్రధాన పరిశ్రమగనుండి, మొత్తము జనాభాలో నూటికి 80 మందికిపైగా తమ జీవనోపాధికి వ్యవసాయముపైననె ఆధారపడియున్న దేశములో వ్యవసాయపంటల ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు తమకు తోచినప్పుడు, తమకు సమ్మతమైనట్లుమార్చుకలుగుటవిపరీతముగనె కన్పించును. కాని క్రిందటి దశాబ్దములో పంటలధరల నిర్ణయము, రాష్ట్ర, కేంద్రప్రభుత్వప్రతినిధులు పంటలధరలనుగురించి చేయుచుండిన ప్రకటనలను గమనించిన, భారతరైతాంగము అట్టి విపరీత అవస్థకే నిరంతరము గురి యగుచున్నట్లు విస్పష్టమగును.

యుద్ధకాలమున ప్రభుత్వము తన సిబ్బందికి, సైన్యమునకు ఆహారధాన్యమును సమకూర్చవలసిన బాధ్యతను వహింపవలసియున్నందున క్రమముగ ధరలు పెంచి రైతులనుండి సులభముగ ధాన్యమును పొందకలిగిరి. ప్రభుత్వము క్రమముగ తన బాధ్యతలను తగ్గించుకొనుటవలన, రైతులకు గిట్టుబాటైన ధర లభించువరకు నిలబడియుండగల శక్తిలేనందువలన క్రమముగ ధరలు తగ్గనారంభించినవి. ప్రభుత్వము, ధరలను ఇతర వస్తువుల ధరల ప్రమాణమునకు తగ్గట్టుగ ధాన్యము ధరల నిర్ణయించి వాటిని నిలుపుటకు ప్రయత్నించుటకు బదులు, తగ్గిన ధరలను స్థిరపరచుటకు ప్రయత్నించిరి. ప్రభుత్వముగాని, ఆర్థిక ప్రవీణులుగాని పంట ధరలను నిర్ణయించునపుడు కొద్ది కమతములుగల రైతులస్థితినిగాక, భూస్వాములసంపదనే గమనించుటవలన వ్యవసాయపంటల ధరలకు, పారిశ్రామిక వస్తువుల ధరలకు సంబంధము లేకున్నది.

అమెరికాయందు ట్రూమన్ ప్రభుత్వము ముందు పంటలధరలను నిర్ణయించి అప్రమాణములో ఇతర పారిశ్రామిక వస్తువులధరలను నిర్ణయించెను. కేవలము పంటల ధరలను నిర్ణయించుటతో తృప్తి చెందక పంటదారులకు ఆ ధరముట్టునట్లు అవసరమైన ఏర్పాట్లు చేసెను. కొనువారులేకున్న ప్రభుత్వమే ఆ ధరలకు సరుకును కొనుటకు సిద్ధముగనున్నది. ఇదిగాక పైరుల భీమా, ధాన్యము నిలువచేయుటకు గిడ్డంగులు మొదలైన అనేక సదుపాయములను రైతులకు కల్పించెను.

భారతప్రభుత్వము ఇట్టి సౌకర్యములను వేటిని కల్పింపకపోగా జీవనవ్యయప్రమాణములో ఏమాత్రము పెరుగుదల కన్పించినను ప్రభుత్వము వెంటనే ఆహారధాన్యముల ధరలను తగ్గించుటకు ఉపక్రమించుట సర్వసాధారణమైనది.

రూపాయిమారకము విలువలో వచ్చిన మార్పుకారణముగ, జీవనవ్యయప్రమాణము, ఎవరెన్ని హామీలు ఇచ్చినను, కొంత పెరుగక తప్పలేదు. ఆ పెరుగుదలను తగ్గించుటకు, ఇపుడు భారతప్రభుత్వము బట్టల, ఆహారధాన్యముల ధరలలో పదవవంతు తగ్గించుటకు తీర్మానించినది. ఈ విషయమై నిన్న, నేడు ఢిల్లీలో సమావేశమైన ఆహారమంత్రులు అంత్య నిర్ణయము చేయనున్నట్లు తెలియుచున్నది. లోగడ ధరల తగ్గింపు సూచన చర్చకు వచ్చినపుడు రాష్ట్ర ఆహారమంత్రి ఆ ప్రతిపాదనను ప్రతిఘటించి యుండెను. తుదకు గత సంవత్సరము ధాన్య నేకరణ మందముగ నున్నకారణముగ ధాన్యము ధరలను పెంచవలసి వచ్చెను. అతః పూర్వము రైతులకు 'బోనస్' ఇవ్వవలసి వచ్చెను. వీటన్నింటిని గమనించిన ధాన్యమునకు గిట్టుబాటైన ధర యుండిననే ఉత్పత్తి హెచ్చుటకు, నేకరణ సంతృప్తికరముగ సాగుటకు అవకాశమున్నట్లు కన్పించుచున్నది. ప్రభుత్వ మీ యథార్థమును గ్రహించి వ్యవహరించుటకు బదులు సరిగ్గ పంట చేతికి వచ్చునమయమున ధాన్యముధర తగ్గింప ప్రయత్నించుచున్నది. ఇందువలన ధాన్య నేకరణ దెబ్బ తినగలదు.

రైతుల వ్యవసాయఖర్చులు తగ్గలేదు. వ్యవసాయకూలీల వేతనమునకు పరిమితి లేదు. వారు పని చేయుకాలమునకు నిర్ణయములేదు. వారిపనికి ఒక ప్రమాణము లేదు. వీటన్నింటివలన వ్యవసాయఖర్చులు విపరీతముగ పెరిగిపోయినవి. ప్రభుత్వము తక్కువ ధరలకు ఎరువును, విత్తనములను, కంట్రోలుధరలకు వ్యవసాయపరికరములను సప్లయి చేయుటవలనను తక్కువ భూవసతిగల రైతులకు లాభించుటలేదు. పైగా, ధరలను తగ్గించుటవలన జన సామాన్యము నందలి కొనుగోలు శక్తి తగ్గి, వ్యాపారలావాదేవీలుకూడ సన్నపడగలవు.

తమ నాణెము కొనుగోలు శక్తిని వృద్ధిచేయుటకు కంట్రోలు శాసనముల అమలుజరిపి ధరలను అదుపులో నుంచుట సరియైన మార్గము గాదు. ప్రభుత్వ ఆర్థిక విధానమే సంపూర్ణమైన పరివర్తనమును పొందవలసియున్నది. ఇట్టి చిల్లరసంస్కరణలవలన, అసంపూర్ణ చర్యలవలన పరిస్థితులు అభివృద్ధి కాకపోగ, మరింత అధ్వాన్నము కాగలదు. ఇంకను దాదాపు ఐదు లక్షల టన్నుల ధాన్యమును నేకరింపవలసియుండగ, ధరలను తగ్గించుట వివేకముగాదు. ఈ తగ్గింపు వలన ప్రత్యక్షముగ గోచరించు మార్పు ఒక్కటే—ఆహారధాన్యముల కంట్రోలు ధరకు, 'బ్లాక్ మార్కెట్' ధరకు ఇప్పటికంటె ఎక్కువ వ్యత్యాసముండును. అందువలన అక్రమ క్రయవిక్రయములు వృద్ధికాగలవు.

కమ్యూనిస్టుల అరెస్టు

వరంగల్లు, అక్టోబరు 8: మానుకోట తాలూకా మూడుపుగల్లు గ్రామంలో కమ్యూనిస్టులని 7 గురిని అరెస్టుచేసి వరంగల్లు తీసుకొనివచ్చారు.

నూర్యాపేట తాలూకా' అర్వపల్లి, బొప్పారం గ్రామాలలోను మానుకోట తాలూకా మునిమడు, రాజులగ్రామాల్లోను హత్యలుజరిగినవేరానికి 8 మంది కమ్యూనిస్టులు అరెస్టుచేయబడ్డారు. వీరిలో ఒకడు విజయవాడలో అరెస్టు చెయ్యబడెను.

ప్రేగ్‌లో అరెస్టులు

ప్రభుత్వ ప్రతికూలురపై కఠిన చర్యలు

ప్రేగ్, అక్టోబరు 6: ప్రేగ్‌లో ఈ వేళ రాత్రి పోలీసులు రోడ్డు రైలు నవాణాను నిలిపివేసి నగరవ్యాప్తంగాసోదాలు అరెస్టులు జరుపుతున్నారు. గడచినవారం రోజులుగా రోడ్లమీద నిఘాపెట్టి వచ్చిపోయే ప్రతి ప్రయాణీకుణ్ణి నిలబేసి అనవాళ్లు ఆరాలుతీసి మరీ వదులుతున్నారు. అరెస్టు అయిన వ్యక్తుల సంబంధీకులను అనవసరంగా మాట్లాడవద్దని పోలీసులు హెచ్చరిక చేశారట.

సరిగ్గా ఏమి జరుగుతున్నదీ విశదంగా ఎవ్వరికీ తెలియదు. కాని దేశంలో ఏదో చాలా తీవ్రమైన అల్లకల్లోలమే జరుగుతున్నదిమాత్రం విస్పష్టం. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అనేకమంది ఉన్నత ప్రభుత్వోద్యోగులను అరెస్టు చేయడమో లేక పృచ్ఛచేయడంతోసం నిర్బంధంలో ఉంచడమో జరిగింది. పరిపాలనావ్యవస్థలోంచి అవిశ్వసనీయులైన వారి నందరిని వరుసపెట్టి ఏరిపారవేయడానికి ప్రభుత్వం పెద్దఎత్తున సిర్మాలవ కార్యక్రమం ప్రారంభించిందని అర్థం అవుతోంది.

మనుష్యులు హఠాత్తుగా అదృశ్యం అయిపోవడం, అనేకచోట్ల తుపాకికాల్పులు వినపడడం, వందలకొలదిగా అరెస్టులు జరగడం ఈ మొదలైనవార్తలతో నగరం అట్టుడికినట్లు ఉడికిపోతుంది. ప్రేగ్ భయోత్పాతంలో గజగజ వణికిపోతోంది. అధికారవర్గాలు వ్యాఖ్యానం చేయ నిరాకరిస్తున్నారు.

పాశ్చాత్య దేశసామధూతిపరులతోగాని ట్రాట్స్కీమతస్తులతోగాని ప్రస్తుతంలేదా పూర్వం యన్కించిత్తు సంబంధం ఉన్నదని అనుమానం కలిగినా పట్టుకొని అరెస్టు చేస్తున్నారని తెలుస్తున్నది.

యుద్ధకాలంలో పాశ్చాత్య దేశాలతో సంబంధాలుపెట్టుకున్నకమ్యూనిస్టులుఅందరూ దెబ్బతింటున్నారు. విదేశాంగ శాఖసమాచారాలాయలానికి ప్రస్తుతం అధిపతిగా ఉన్న వ్యక్తిని తొలగించి ఆతని స్థానే ఒక కొత్త వ్యక్తిని నియమించారు. అరెస్టులు కేవలంపరిపాలనావ్యవస్థలోనుకమ్యూనిస్టు పార్టీలోను మాత్రమే జరగడం లేదు. అనేకమంది లాయర్లు కూడా అదృశ్యమైపోయినట్లు బహుప్రాంతాలనుండి వార్తలు వస్తున్నవి. వ్యాపారస్థులను అనేకమందిని పోలీసులు, దుకాణాలు మూసివేయమన్నారు.

అరెస్టు అయిన వారి సంఖ్య వందల్లో వుంటే, ఈ విధంగా వృత్తి వ్యాపారాలు విరమించుకోవలసి వచ్చిన వారిసంఖ్య అంతకన్న ఎక్కువగా ఉన్నది.

కమ్యూనిస్టేతర రాజకీయపక్షాలకు చెందిన నాయకులు ప్రధానంగా ప్రభుత్వంయొక్క నిగ్రహానికి గురి అయినవారని తెలుస్తున్నది. ఇటీవల బుడాపెస్టులో జరిగిన రజ్జుకేసు విచారణతుఅరెస్టులకు పరోక్షంగా హేతుభూతమై ఉండవచ్చును అని కొందరు ఊహాగానం చేస్తున్నారు.

ఈ క్రిందజెప్పిన సంఘటనలు కూడా దీనికి దోహదం అయి ఉండవచ్చునని విదేశీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.-

1. ప్రాడెక్ క్రాలోవ్‌లో గతమాసం ఆయుధాలపాతర ఒకటి బైటపడడం.

2. గత శనివారంనాడు నడుస్తున్న ఒక నలుపురంగు కారులోంచి ఎవరోతుపాకులుపేల్చి 8 గుర్రాన్ని చంపడం.

8 సోమవారంరాత్రి స్వదేశాంగశాఖ కార్యాలయం సమీపంలో ఉన్న ఒక కట్టడం తగలబడడం.

జెకోస్లొవాకియాలో చర్చిల స్వాధీనం

ప్రేగ్, అక్టోబరు 6: దేశంలో ఉన్న చర్చలన్నిటిని వచ్చేనెల 1 వ తేదీన స్వాధీనపరుచుకోడానికి జెకోస్లొవాక్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం యొక్క కార్యక్రమాన్ని పొందుపరుస్తూ ఒక ముసాయిదా బిల్లు తయారు చేయబడింది.

రాష్ట్ర ఆహారపరిస్థితి

మదరాసు, అక్టోబరు 7: రాష్ట్ర ఆహారనిల్వ 1949 సెప్టెంబరు 19 కి 245030 టన్నులకు తగ్గినది. సెప్టెంబరు 10 నాటికి 215 టన్నుల మొక్కజొన్నలు ఇతర ధాన్యములు 73964 టన్నులు నిల్వయున్నవి. గోధుమలు 39,222 టన్నులు గోధుమ్ పదార్థములు 15088 టన్నులు వున్నవి అని ప్రభుత్వం సెప్టెంబరు మొదటి పక్షం నివేదికలో ప్రకటించినది.

ప్రకటన ఇంకనూ ఈ పదిహేను రోజుల్లో ఒరిస్సా, కూర్గు, వింధ్యప్రదేశ్ విదేశములనుండి అవడి కేంద్రగిడ్డంగుల నుండిన అందిన సరుకుతోచేరి 10133 టన్నుల బియ్యము 20 టన్నుల రాగి, 19 టన్నుల జొన్నలు ఒరిస్సానుండి అందినవని తెల్పుచున్నది. ఇదే కాలమున 3034 టన్నుల గోధుమలుగాని గోధుమ పదార్థములు అందినవనికూడ ప్రభుత్వము ప్రకటించినది.

కాశ్మీర్‌పై నెహ్రూ-అట్లీ చర్చలు

1 వ పేజి తరువాయి

[illegible] ఇతర కార్యభారవహ్నాదినాలుగాసే వుం[illegible]

లండన్, [illegible] ఈ మూడురోజుల్లోను పండిట్ నెహ్రూ బ్రిటిష్ ప్రధాని అట్లీ, ఆర్థికమంత్రి సర్ స్టాఫర్డులను కలుసుకుంటారు.

పండిట్ నెహ్రూ సర్ క్రిప్పు సమావేశాన్ని గూర్చి బ్రిటిష్ అధికారిక వర్గాలవారు ఒక విధంగా వ్యాఖ్యానిస్తున్నారు. వీరిద్దరు స్నేహితులు గనుక కలుసుకుంటున్నారు. అయినా పౌను విలువ తగ్గింపును గూర్చి వీరు నిర్మొగమాటంగా చర్చించవచ్చును. ఈ విషయాన్ని గూర్చి పార్లమెంటులో పండిత నెహ్రూ ఒక ప్రకటన చేశారు. భారతఆర్థికమంత్రి డా॥ ముత్తయ్ ఇంకో ప్రకటన చేశారు. కామన్‌వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశానంతరం బ్రిటన్ తన విధానాన్ని తీవ్రంగా మార్చుకున్నదని డా॥ ముత్తయ్ ఈ సందర్భంలో అన్నారు. ఇప్పుడు లండన్‌లో జరుగనున్న ఈసమావేశంలో వీరిద్దరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తీకరించుకుంటారు, అని రాజకీయ వర్గాలవారు అంటున్నారు.

పౌను విలువను తగ్గించడానికి ముందు జరిగినవ్యవహారమంతా పండిట్ నెహ్రూకు నివేదించడానికి సర్ చింతామణి దేశముఖ్ అమెరికానుంచి లండనుకువస్తున్నారు.

బ్రిటన్ తన ద్రవ్యం విలువ తగ్గించిన అనంతరం పాకిస్థాన్ తనరూపాయి మారకపు రేటును తగ్గించక పోవడం ఇండియాలో ఎంతఆశ్చర్యాన్ని కల్గించిందో. బ్రిటనులోగూడా అంతేఆశ్చర్యాన్ని కల్గించిందని బ్రిటిష్ ఆర్థిక వ్యవహారజ్ఞులు నేరు వెల్లడి చేసారు. పాకిస్థాన్ ఆర్థికమంత్రి వాషింగ్టన్ సమావేశనల సందర్భంలో తనతో మాట్లాడకూ, పాకిస్థాన్‌గూడా బ్రిటన్ త్రోక్కిన దారినే త్రొక్కుతుందని మాటఇచ్చారనీ, అందువల్ల లండన్‌లో తనకు కల్గిన ఆశ్చర్యంలో ఇండియాలో కల్గిన ఆశ్చర్యంకన్నా ఇబ్బడి యైనదని వీరు అంటున్నారు.

సోమవారంనాడు భారతప్రధాని పండిట్ నెహ్రూ 10 డౌనింగు వీధిలో అట్లీ ప్రధాని నివాసమునకుంటారు. ఈ సందర్భంలో, వీరిద్దరు చర్చించే విషయాలలో కాశ్మీర్ సమస్య ప్రాముఖ్యతవహిస్తుందని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు కాశ్మీర్ సమస్య విషయంలో పరిష్కార్తృత్వానికి ఇండియా అంగీకరించని కారణంగా ఈ బ్రిటిష్ పత్రికలు ఇండియాను దుయ్యబట్టినా, బ్రిటిష్ అధికారవర్గాలుమాత్రం కాశ్మీర్ విషయంలో ఇండియాచూపుతున్న విశాల దృక్పథాన్ని సమర్థిస్తూనే వున్నారు.

కాశ్మీర్ సమస్యా పరిష్కార విషయంలో ఏ మధ్యవర్తిత్వం జయప్రదం కావాలన్నా ఆమధ్యవర్తో, మధ్యవర్తులో ఇరువర్గాల విశ్వాసాన్ని చూరగొనే వారు గావుండాలి.

కాశ్మీర్ కమిషన్ నూచనలను ఆమోదించలేనిందని అట్లీ తానుచేసిన విజ్ఞప్తిని ఉపసంహరించుకొనే సావకాశం ఏమీ ఇక్కడలేదు. కాని ఆయన విజ్ఞప్తిని ఇండియాలో కొన్ని వర్గాలవారు అపార్థం చేసుకున్నందువల్ల ఇక్కడి రాజకీయవర్గాలవారికి విచారంకల్గింది.

కాగా ఈసందర్భంలో అట్లీ ప్రధాని భారత ప్రధానితో ఈసమస్య ఎటూతెగని కారణంగా ఆసియాలో కల్గుతున్న విపరీత పరిస్థితుల దృష్ట్యా సమాలోచనలు జరుపుతారని ఈవర్గాలవారు అంటున్నారు.

పోతే ఇక కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి 3 మార్గాలే వున్నాయని వీరు అంటున్నారు. అందులో.

1 యుద్ధం ద్వారా దీనివల్ల ఎవరికీ మేలు చేకూరదు.

2 పరిష్కార్తృత్వంద్వారా ఇండియా దీన్ని ఎప్పుడూ అంగీకరించదు.

3. మధ్యవర్తిత్వం కాశ్మీర్ కమిషన్ చేర్కొన్న విషయాలలోనే గాక ఇంకా అన్ని విషయాలలోను ఇది పరిష్కరించాలి.

కాని కాశ్మీర్‌లో మధ్యవర్తిత్వం జయప్రదంగా కొనసాగాలి. అంటే, ఆ మధ్యవర్తో, మధ్యవర్తులో, ఇరుపక్షాల గౌరవాన్ని, విశ్వాసాన్ని చూరగొనాలి. ప్రస్తుతం ఉన్న కమిషన్ అందుకు చాలా దూరం వుండడమే కాకుండా మధ్యవర్తిత్వం నెరపే అంతకాహత్తు కలదిగా గూడా లేదు.

కొంతమంది ముగ్గురు సభ్యులతో వున్న ఒక మధ్యవర్తిత్వ సంఘాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందంటున్నారు. ఇందులో ఒకరిని ఇండియా, ఒకరిని పాకిస్థాన్ ఎంచుకుంటే, ఆ యిద్దరు కలిసి మూడో వాణ్ణి ఎంచుకోవలసివుంటుంది. ఇదిగూడా అంతియోగ్యమైన పద్ధతిగా లండను రాజకీయ వర్గాలవారికి తట్టడం లేదు

పోతే మిగిలింది ఒక మధ్యవర్తి నిర్ణయానికి ఈ విషయాన్ని వదిలి వేయడం. ఆ మధ్యవర్తి అంతర్జాతీయంగా గూడా గౌరవమర్యాదలు వున్నవాడై వుండాలి. ఈ యేకవ్యక్తి మధ్యవర్తిత్వం పట్ల లండను రాజకీయవర్గాలవారు సంతుష్టులైనట్లు కన్పిస్తున్నది. సోమవారంనాడు జరిగే సమాలోచనలలో అట్లీ, ఈవిషయాన్నే పండిట్ నెహ్రూతో సంప్రదిస్తారు,

నవంబరు రెండో పాదంలో కాశ్మీర్ కమిషనువారు తమ నివేదికను భద్రతా సంఘంవారికి సమర్పించవచ్చునని రూఢిగా తెలుస్తున్నది. ఆలోపుగా, ఇండియా, పాకిస్థానులు మధ్యవర్తి పరిష్కారానికి ఒప్పుకొనే పక్షంలో భద్రతా సంఘంవారు, అది లేదా దాన్ని ఎజెండాలో అట్టే పెట్టివుంచుతారు.

సోమవారంనాడు, పండిట్ నెహ్రూ ఒక్క అట్లీనేగాక, లార్డు ఎడిసన్, అన్యూరిన్ బెవాన్‌లను, సూడా, కలుసుకుంటారు. ఆవ్యాళ్ళ సాయంత్రం ట్రూమన్ సభాపతి పంపిన ప్రత్యేక విమానంలో పండితుడు అమెరికాకు ప్రయాణమైపోతారు.

'ఎకనమిస్టు' పత్రిక సూచన

లండన్, అక్టోబరు 6: పూర్వం సార్ మైదానం విషయంలో జాతీజాతిసమితి ఏర్పాటుచేసినట్లు, కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సాయుధ బలాన్ని వినియోగించడం అవసరమని లండన్ ఎకనమిస్టు నేడు ఒకసూచన చేసింది.

కాశ్మీర్‌లో ఆజాద్ కాశ్మీర్ సైన్యాలు వున్నంతవరకు ఇండియా, అబ్దుల్లా పోలీసులు వున్నంతవరకు పాకిస్థాన్, జనవాక్య నిర్ధారణకు అంగీకరించవు. ఈరెండు దేశాలు ఆ సైన్యాలను, పోలీసులను ఉపసంహరించడానికి ఒప్పుకుంటే, కాశ్మీర్ అరాచకం తప్పదు. మహారాజా స్వయంగా తన సంస్థానాన్ని ఇండియాలో చేర్చారు గాబట్టి, కాశ్మీర్‌లో శాంతిభద్రతలను కాపాడే బాధ్యతఅంతా ఇండియామీద వున్నది. అందువల్ల ఇండియా సంస్థానంలో అరాచకం ప్రబలడానికి అంగీకరించదు.

అందువల్ల కాశ్మీర్‌లో శాంతిభద్రతల రక్షణ నిమిత్తం ఐక్యరాజ్యసమితి ఒక సైన్యాన్ని ఆచ్చటకు పంపాలి. ఆచ్చట దాని పాలన కొంతకాలంపాటు సాగాలి. దేశంనుంచి బయటకుపోయినవాళ్ళంతా రావాలి. సరియైన ఓటర్ల జాబితాలు తయారుకావాలి. ఇరువర్గాల అభిప్రాయాలు వాళ్ళకు తెలియజేసేందుకుగాను ప్రచారం చేసేందుకు మరికొంతకాలం కావాలి.

ఇదంతా అయ్యేటప్పటికిఎట్లాలేదన్నా ఒకసంవత్సరం పడుతుంది. ఇండియా పాకిస్థాన్‌లమధ్య యుద్ధంరాకుండా చేయాలంటే ఇంతకన్నా వేరేమార్గం లేదు. ఇట్లాచేస్తే ఐక్యరాజ్యసమితి ఎటువంటి సమస్యనైనా అవలీలగా పరిష్కరించగలదన్న మాటగూడా వస్తుంది. నిజానికి కాశ్మీర్ సమస్య కొంచెం పట్టిచూడవలసినటువంటిదే.

జమ్మూ, కాశ్మీరులో ఎన్నికలు

శ్రీనగరు, అక్టోబరు 7: జమ్మూ కాశ్మీరు సంస్థానానికి ఎన్నికలపట్టీలు తయారుచేసేనిమిత్తం సంస్థానప్రభుత్వం వారు కొన్ని ఏర్పాటులుచేసి ఈ ఏర్పాటులను తణిఖీచేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమిస్తారని అధికారయుతంగా తెలుస్తున్నది.

పై సంవత్సరారంభంలో శ్రీనగరు, జమ్మూ మునిసిపలుసంఘ ఎన్నికలుజరిగి అనంతరం సంస్థాన రాజ్యాంగపరిషత్తుకు ఎన్నికలు జరుగుతవట

ఈ రాజ్యాంగపరిషత్తు సంస్థాన రాజ్యాంగం రచిస్తుంది. ఇందులో అధిక సంఖ్యాకవర్గంవారు భావి సంస్థానప్రభుత్వం నిర్వహిస్తారు.

ఈ సంస్థానచరిత్రలో మొట్టమొదటి సారిగా సంయుక్తనియోజక వర్గాలతో మునిసిపలు ఎన్నికలు జరుగనున్నవి.

హైదరాబాద్ కాంగ్రెసు ఎన్నికలు

పోలింగ్ స్టేషన్‌వద్ద కొట్లాట

హైద్రాబాద్, అక్టోబరు 7: పాలిబండ పోలింగు స్టేషన్ వద్ద నేటి ఉదయం కాంగ్రెస్ ప్రతినిధుల ఎన్నికలు జరుగుతున్నప్పుడు రెండు పక్షాలకు చిన్న కొట్లాట జరిగిన సందర్భంలో పోలీసులు ముగ్గురిని కష్టడీలోకి తీసుకొన్నారు. ఒక పక్షానికి చెందిన కొంతమంది తమ ప్రతినిధులద్వారా వోటు వేయించటానికి రెండవ పక్షంవారు అభ్యంతరం చెప్పటంవల్ల యీ కొట్లాట జరిగినట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంలో ఒకడిమీద జబర్దస్తీ చెయ్యటం జరిగిందట. పోలీసులు వచ్చి పరిస్థితినిఅదుపులోకి తీసుకొచ్చారు. పోలింగు శాంతంగా కొనసాగింది. స్వామి రామానందతీర్థ, బూర్గుల రామకృష్ణారావు డా॥ జి. ఎస్. మేల్కోట్, తదితర కాంగ్రెస్ నాయకులు పోలింగు స్టేషన్లను దర్శించి, ఓటర్లు శాంతియుతంగా ఓటు చెయ్యగలసిందని విజ్ఞప్తి చేశారు. (స్వ.వి)

రిజర్వు బ్యాంకు బంగారం అమ్మకం

(1-వ పేజీ తరువాయి)

వున్నది. ప్రభుత్వం దేశంలో ధరలు తగ్గించాలని చేస్తున్న ప్రయత్నాలకు ఇది దోహదం ఇస్తుంది. రిజర్వు బ్యాంకు బంగారాన్ని అమ్మజూపడం తిరువాయిగా బొంబాయి మార్కెట్టులో రెడీ బంగారం ధర తులానికి రూ॥రూపాయలు తగ్గిపోయింది.

ఇప్పుడు బంగారాన్ని అమ్మడంమంచిదికాదనేవాళ్ళభావం ఇది. ప్రభుత్వం రూపాయిమారకపు రేటును తగ్గించిన ఈ పరిస్థితిలో బంగారాన్ని నిల్వచేసివుంచుకోవడం మంచిది. అసలు బంగారం తగినంతగా నిల్వలేకపోవడంచేతనే రూపాయి మారకం విలువను తగ్గించవలసి వచ్చింది. నిజంగా ప్రభుత్వం బంగారాన్ని ఎంత దొరికితే అంతదాచి వుంచుకోవలసిన పరిస్థితి వచ్చినప్పుడు రిజర్వుబ్యాంకు పౌండ్లను ఆహ్వానించడం అయోగ్యంగావుంది యుద్ధావసరాల్లోతప్ప ఇతర సమయాల్లో బంగారాన్ని వాడటం పనికిరాదు.

లండను వ్యాపారస్థుల తత్తరపాటు

లండను, అక్టోబరు 7: ఇండియాలో రిజర్వుబ్యాంకు బొంబాయి మార్కెటు నందు మొట్టమొదటిసారిగా బంగారమును అమ్ముచున్నందుకు లండనులోని వెండి బంగారు వర్తకులు తికమకపడుచున్నారు. ఇటీవల హైదరాబాదు సంస్థానంతాలూకు వెండిని రిజర్వుబ్యాంకుఅమ్మెను. అదేవిధముగా ఇప్పుడు హైదరాబాదు బంగారమునే అమ్ముచుండవచ్చును. భారతదేశములో పెరిగిన హెచ్చుధరలను తగ్గించుటకు రిజర్వుబ్యాంకు ఈ రీతిగా బంగారమును అమ్ముచున్నదని తలంచుచున్నారు. హైదరాబాదు వెండిని ఇటీవల రిజర్వుబ్యాంకు కొలదిమాసాల క్రిందట అమ్మడం ప్రారంభించిన అనంతరము ఇండియాలో ప్రత్తిధరలుతగ్గెను. రిజర్వుబ్యాంకు బంగారమును అమ్ముట సాగించినది గనుక, వెండి అమ్మకమును తగ్గించవలెనని నేడు బొంబాయినుండి వార్తవచ్చెను. అమెరికానుండి వచ్చెడి ధాన్యాలపై పంటకు పైకం చెల్లించుటలేదు. ఈ కారణములవల్ల ద్రవ్యోల్బణ ప్రతిక్రియ మరింత ఎక్కువగా నుండగలదు.

ఒక ఔన్సు బంగారమును రిజర్వుబ్యాంకు అమ్ముటవల్ల దానియొక్క అధికార నిర్ణీతమైన చెలకంటె ఎక్కువ ద్రవ్యమున చలామణీలో నుండి రిజర్వుబ్యాంకు తీసివేసికోగలదు. నేడు బొంబాయిమార్కెటులో ఒకఔన్సు బంగారమునకు 458 షిల్లింగులు ధర పలుకుచున్నది. సవరనువెల 475 షిల్లింగులవరకు పలుకుచున్నది. మారకపురేటును తగ్గించినప్పటినుండి అధికారరీత్యా ఉన్న 248 షిల్లింగులధరతో పోల్చిచూస్తే బాగానే ఉన్నది.

హైదరాబాదు బంగారమును రిజర్వుబ్యాంకు యిప్పుడు అమ్మితే తిరిగి యింకొకసారి అమ్మడానికి బంగారమును ఎక్కడనుంచి తెచ్చిపోగలదనే ప్రశ్న వస్తుంది.

ఇండియా కు సవరనులను ఔన్సు 1 కి 320 షిల్లింగులు చొప్పునకొనడమే జాత్రికా ప్రభుత్వము అమ్మదలంచియున్నదని నిన్ననే వార్త వచ్చినది రిజర్వుబ్యాంకు తన బంగారు అమ్మకములను సాగించదలంచు కున్నట్లయితే చాలా బంగారమును సేకరించవలసి యుంటుంది.

రోజు 1 కి 10 వేల తులముల బంగారమును వచ్చే సోమవారం నుండి యీ నెలాఖరువరకు రిజర్వుబ్యాంకు అమ్మదలంచియున్నదనియు అటుపిమ్మట యెంత బంగారమును ప్రతిరోజూ అమ్మేదిన్ని తరువాత ప్రకటించడమనుకుననియు బొంబాయి నుంచి వచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. కనుక ప్రతిరోజున్ను 85 వేల పౌనుల కిమ్మతుగల బంగారం అమ్మబడును. అనగా ఒక్కమాసంలో 20 లక్షల పౌనుల బంగారం అమ్మబడును. ఇండియాలోని బంగారు గనులలో ఉత్పత్తియగు బంగారు గనుల కంపెనీలు తమ కిష్టమయినవారికి అమ్ముకోవచ్చును. సదేశమైనను కొనుక్కోవచ్చును. మీరువ్యాపారానికి అమ్ముటకై దేశంలోని బంగారును రిజర్వుబ్యాంకు కొనుట లేదు. ఔన్సు 1 కి 248 షిల్లింగులనీది అధికారరీత్యా నిర్ణయింపబడిన బంగారం ధర. ఆ ధరకు కొని బొంబాయి మార్కెటులో ఔన్సు 1 కి 458 షిల్లింగులు లేదా 475 షిల్లింగుల చొ॥ అమ్ముడం చాలా బాగాయుంటుంది. ఈ రీతిగా ఆయా రాజ్యాలు ప్రభుత్వములు బంగారమును చౌకగాకొని లాభానికి అమ్ముకొనవచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి అనుమతించుచునే యున్నది. ఫ్రెంచి ప్రభుత్వం బెల్జియం ప్రభుత్వం యీ విధంగా బంగారం కొని లాభానికి అమ్ముచున్నవి ఇప్పుడు భారతప్రభుత్వంకూడా పాటించినది.

అమెరికా ఫెడరలు ఇండియా రిజర్వుబ్యాంకువారు డాలర్లు చెల్లించి బంగారమును అధికార నిర్ణీతమైన రేటుకు కొనుక్కోవచ్చును కానిఅరీతిగా కొనుక్కొన్న బంగారమును లాభపాటిగా తిరిగి అమ్ముకోరాదు. ఇటీవల అమెరికావద్దనుంచి ఇటలీప్రభుత్వ బంగారమును అధికార నిర్ణీతమైనరేటుకు కొనుక్కొన్నది. బయట మామూలు వెండి బంగారు మార్కెటులో ఆ బంగారమే ఒకటిన్నరరెట్లు వెలకు అమ్ముబడుచున్నదని ఇటలీ విదేశాంశాఖ ప్రకటించెను.

భారతదేశంలోనికి దొంగచాటుగా గత సంవత్సరము 18 లక్షల ఔన్సుల బంగారము చేర్చబడెనని అనధికార లెక్కల ద్వారా అంచనా వేయబడెను.

దక్షిణాఫ్రికాప్రభుత్వము గత ఫిబ్రవరి మాసమునందు తన బంగారు నిల్వలను అమ్ముట ప్రారంభించెను అదేరీతిగా ఇండియా రిజర్వుబ్యాంకుకూడా బంగారం అమ్మకం సాగించినది. కాని యీ వ్యాపారం ఏరీతిగా ఎంతవరకు సాగునో ఏరీతిగా పరిణమించునో చూడవలసి యున్నది.

కెనడా బంగారునిల్వతరుగు

అట్టావా, అక్టోబరు 7. గత సెప్టెంబరుమాసములో కెనడా ప్రభుత్వపు భుజానాలోని బంగారు నిల్వలోను అమెరికను డాలరులలోను 21 లక్షల డాలర్లు తరుగు లెక్క తేలినదని నేడు కెనడా విదేశాంశాఖ మంత్రి శ్రీ లాసు ఆబ్బాటుగారు ప్రకటించిరి. సెప్టెంబరు మాసాంతమునకు 98 కోట్ల 50 లక్షల డాలర్లు కిమ్మతువరకు నిల్వయుండెను. ఒక సంవత్సరంక్రిందటయీ నిల్వ 85 కోట్ల 50 లక్షల డాలర్లు మాత్రమే యుండెను.

అధికడాలర్ సంపాదనకే రూపాయి విలువ మార్చలేదు

పాక్ ఆర్థికమంత్రి ప్రకటన

లండన్, అక్టోబర్ 7: అధికంగా డాలర్లను సంపాదించాలన్న ఉద్దేశంతోనే పాకిస్థాన్ తన రూపాయి మారకపు రేటును తగ్గించలేదని పాకిస్థాన్ ఆర్థిక మంత్రి గులాం మహమ్మద్ నేడిక్కడ ప్రకటించాడ

రాష్ట్ర శాసనసభల కాంగ్రెస్‌పక్షనాయకత్వం

కాంగ్రెస్ కార్యవర్గనిర్ణయాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 7: రాష్ట్ర శాసనసభలలోని కాంగ్రెసుపార్టీ నాయకుల అధికార కాలపరిమితి ఆయా శాసనసభల జీవిత కాలపరిమాణంతో సమానంగా ఉండవలెనని కేంద్ర పార్లమెంటరీబోర్డు ఇటీవల చేసిన నిర్ణయమును కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించింది.

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం కార్యకలాపములను సాంస్కృతి రంగానికి పరిమితం చేసుకున్నంతకాలం స్వయంసేవక సంఘసభ్యులు కాంగ్రెసులో సభ్యులుగా చేరవచ్చునని, కార్యవర్గం నిర్ణయించినది. అయితే వీరు కాంగ్రెసులో ఒక ప్రత్యేకవర్గంగా ఏర్పడకూడదు.

తూర్పుపంజాబు కాంగ్రెసు కార్యవర్గంమీద విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ 19 మంది కాంగ్రెసు సంఘసభ్యులు పంపిన విజ్ఞప్తిని కార్యవర్గం తోసివేసింది.

లాయర్లుగా ఉండి శాసన సభలలోను కాంగ్రెసు కమిటీలలోను సభ్యులయిన వారు తమవృత్తికి సంబంధించిన వ్యవహారాలమీద ప్రభుత్వోద్యోగులను గాని మంత్రులనుగాని దర్శించకూడదు.

కాంగ్రెసు ప్రాథమిక పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను పరిశీలించడానికి ఒక సబ్‌కమిటీ నియమింపబడెను. ఈ సబ్‌కమిటీలో ఈ క్రిందివారు సభ్యులుగా నియమింపబడిరి :— డా॥ పట్టాభి, శంకర్‌రావ్‌దేవ్, కళా వెంకట్రావు, నిజలింగప్ప, రామసహాయ్, ఎన్. జి. రంగా.

స్థానిక సంస్థలలో ఉద్యోగులుగా ఉన్నవారిని కాంగ్రెసు సంస్థలకు ఎన్నిక సభ్యులుగా ఎంచుకోగూడదని కార్యవర్గం నిర్ణయించింది.

చైనా కమ్యూనిస్టు ప్రభుత్వాభ్యర్థన

కామన్వెల్తు దేశాలతో బ్రిటన్ సంప్రదింపులు

లండన్, అక్టోబరు 7 : తమ ప్రభుత్వమును గుర్తించవలసినదిగా చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపంపిన అభ్యర్థన విషయమై బ్రిటన్ కామన్వెల్తు దేశాలతోనూ,అట్లాంటిక్ ఒడంబడికలోని దేశాలతోనూ సంప్రదింపులు జరుపుతున్నది. అని బ్రిటిషు విదేశాంగ కార్యాలయప్రతినిధి ఒకరు తెలియజేస్తున్నారు.

అయితే, ఈ సంప్రదింపులన్నీ రాయబార కార్యాలయాలద్వారానే జరిగిపోతున్న కారణంగా, ఇందుకోసం ప్రత్యేక సమావేశాన్ని యేర్పాటుచేసే ప్రసక్తి లేదన్నారు.

కూకంగ్‌లో చైనా కమ్యూనిష్టుల ప్రవేశం

కాంటన్, అక్టోబరు 7 : కూకంగ్‌లో చైనా కమ్యూనిష్టులు ప్రవేశించారని తెలుస్తున్నది. క్వాంటంగ్ రాష్ట్రంలో కాంటన్ తరవాత ఇదే ముఖ్యపట్టణం. ఈపట్టణము కమ్యూనిష్టులవశం కావడానికి పెద్ద యుద్ధం ఏదీ జరగలేదని తెలుస్తున్నది. కూకంగ్ చాలా ముఖ్యమైన రైల్వే కూడలి. ఇది కాంటన్‌కు ఉత్తరంగా 120 మైళ్ల దూరంలో ఉన్నది.

జాతీయసైన్యాలు నిన్నరాత్రి కూకంగ్ నుండి కాళీచేసి ఇంకా కొంచెం దక్షిణంగా ఇంగ్‌టాక్ వైపు వెళ్ళిపోయాయని తెలుస్తున్నది.

కూకంగ్ కాంటన్‌ల మధ్య ఉన్న రేడియో టెలిఫోను సంబంధాలు కూడా తెగిపోయాయి.

కమ్యూనిస్టు సేనా నాయకుడు లిన్‌యావో సైన్యాలు కూకంగ్‌కు తూర్పుగా మధ్యహూనాన్ రాష్ట్రంలో కేంద్రీకరింపబడుతున్నాయి.

జాతీయ సేనా నాయకుడు పీచాంగ్‌పి కేంద్రకార్యాలయము, సామగ్రి, హేంగ్‌యాంగ్ నించి కాళీచేసివేశాయని తెలుస్తున్నది. ఈ సైన్యాలు లింగ్లింగ్ వైపు వెళ్లిపోతున్నాయి.

ఈ సైన్యాలు వెళ్లిపోయిన తరవాత జనరల్ లిన్‌పియావో కమ్యూనిస్టు సైన్యాలు హేంగ్‌యాంగ్‌ను ఆక్రమించాయి.

ఇంకా చైనా తూర్పు తీరానికి ఉత్తరంగా షాన్‌యీ కమ్యూనిస్టు సైన్యాలు కింగ్‌టన్ ద్వీపం ఆక్రమించాయి. ఈ ద్వీపం భూసాన్ ద్వీపసమూహానికి దగ్గరగా ఉన్నది. ఈ భూసాన్ ద్వీపసమూహం కమ్యూనిస్టులు ఆక్రమించిన పాంఘేకు తీరంగా 90 మైళ్ళ దూరంలోఉన్నది.

ఖండాంతర వ్యాపారంలో భారతదేశానికిఅనుకూలంగామార్పు

క్రిందటి నాలుగుమాసాల్లోనూ ఎగుమతులు తగ్గి క్రమంగా దిగుమతులు పెరిగినవి

న్యూఢిల్లీ, అక్టోబరు 7: ప్రస్తుత వాణిజ్యసంవత్సరంలో, కడచిన, మే - ఆగస్టుమాస చతుష్టయానికీ, లభించిన లెక్కలనుబట్టి చూస్తే, భారతదేశపు వాణిజ్యస్థితి క్రమాభివృద్ధిలో వున్నట్టు స్పష్టమవుతున్నది. దిగుమతులు క్రమేపీ తగ్గి, ఎగుమతులూ దినదినం పెరుగుతున్నయ్.

మేమాసం మొత్తం దిగుమతులు: 62,70 లక్షల రూపాయలు—ఎగుమతులు 29,55 లక్షలు; జూన్‌మాసంలో దిగుమతులు: రు 54,48 లక్షలు—ఎగుమతులు రు 29,62 లక్షలు; జూలై, రు 55,49 లక్షలు—ఎగుమతులు రు 30,80 లక్షలు; ఆగస్టు దిగుమతులు రు 49,48 లక్షలు—ఎగుమతులు రు 34,75 లక్షలు.

ఈ సంవత్సరారంభంలో 'స్వేచ్ఛా వ్యాపారానుమతుల' పద్ధతి అమల్లో వుండేది. ఈ పద్ధతిని మేనెలలో రద్దు చేశారు. అయితే, ఆసాంతంవరకూ ఆ పద్ధతిని వ్యాపారం జరగటానికి పనికిమిచ్చారు. అందుచేత ఈ సంవత్సరం మొత్తంమీద ఆ మాసంలో వచ్చిన దిగుమతులు చాలా పెద్దమొత్తంగా వున్నయ్. జూన్, జూలై మాసములలోకూడా దీని కాళ కొంచంగావున్నది.

మే నెలనుంచీ మాత్రం దిగుమతులు క్రమేపీతగ్గి, ఎగుమతులు పెరిగినై. ఎగుమతి దిగుమతి వ్యాపారంలో రు 88.15 కోట్లు వెనకబడివున్న వ్యాపారం పుంజుకుని, ఆగస్టు వచ్చేసరికి ఈలోటు రు 14.7 కోట్లకు తగ్గిపోయింది.

సెప్టెంబరులో మన వ్యాపారం ఇంకా చక్కబడి వుండాలి. అయితే సెప్టెంబరు లెక్కలింకా లభించలేదు. ఇంతవరకూ జరిగిన యిచ్చి పుచ్చుకోవటాలు వ్యవహారాన్ని బట్టి చూస్తే పరిస్థితి భారతదేశానికి లాభదాయకంగా వున్నట్టు కనిపించుతున్నది.

బొంబాయి మేరు మార్కెట్ స్థాయి

బొంబాయి, అక్టోబర్ 7. ప్రత్యక్ష పన్నులను తగ్గించటానికి తప్పక ప్రయత్నించుతామని ఖజానా మంత్రి చేసిన వాగ్దానం కారణంగా, బొంబాయి మేరు మార్కెటు ఈ వేళ కొంచెం స్థాయికి వచ్చింది. ప్రవాహంగా సాగిపోతున్న షేర్ల అమ్మకాలు కొంచెం నిలబడినై. కొందరు లోగడ వచ్చిన నష్టాన్ని కూడా కొంచెం కూడదీసుకున్నారు.

ఐక్యరాజ్యసమితి సభ్యుల చెల్లింపులు

డాలర్లలో ఉండడంవల్ల చిక్కు

సులభద్రవాలలో చెల్లింపులు జరగాలని జామ్‌సాహెబు సూచన

లేక్‌సక్సెస్, అక్టోబరు 7: ఐక్యరాజ్యసర్వ ప్రతినిధిసభయొక్క బడ్జెటు కమిటీలో ఇండియా ప్రతినిధి అయిన నవానగర జామ్‌సాహెబు, డాలరు కొరతతో బాధపడే ఐక్యరాజ్యసభ్యుల చెల్లింపులలో అధికభాగం సులభ ద్రవ్యాల రూపేణా ఇవ్వడానికి అనుమతించాలని సూచించారు.

సభ్యుల చెల్లింపులను గురించి ఒకఉపసంఘం చేసిన నివేదికపై జరిగిన చర్చలో జామ్‌సాహేబ్ పై సూచనచేశారు.

సభ్యత్వం గల దేశాలలో ఆర్థిక అభివృద్ధి కలిగినట్లు ప్రకటించబడుతున్నది. గనుక ఆ దేశాలు ఇకముందు ఎక్కువ మొత్తాలు చెల్లించి అమెరికాపై భారం తగ్గించాలని అమెరికా సూచించింది.

ఐక్యరాజ్యసభ్యత్వంగల అనేక దేశాలు అనుభవించే మారకపు చిక్కులు ఇటీవల జరిగిన మారకపురేటు తగ్గింపువల్ల విశదమయిందనీ, స్విజర్లండు వాణిముల (ఫ్రాంకుల)లో చెల్లింపులు జరపాలన్న సూచనవల్ల ప్రయోజనం ఉండదనీ, అనేక దేశాలకు అమెరికా డాలర్లు ఎంత కరువై ఉన్నవో స్విజర్లండు ఫ్రాంకులు మాత్రం అంత కరువుగానే ఉన్నవనీ, సభ్యులు చెల్లించవలసిన మొత్తాలలో కొంత భాగమైనా స్టెర్లింగురూపంలోగాని, ఫ్రెంచి ఫ్రాంకుల రూపంలోగాని చెల్లించడానికి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి అనుమతించాలనీ జామ్‌సాహెబు చెప్పారు.

మోయిన్ నవాజ్ జంగ్‌కు లండన్ హైకోర్టు ఆదేశం

లండన్, అక్టోబరు 7: హైదరాబాద్ నవాబ్ హైదరాబాద్ మాజీ ఆర్థికమంత్రి నవాబ్ మోయిన్‌నవాజ్ జంగ్ మీద, హైదరాబాద్ తాలూకు 4 లక్షల 81 వేల పౌనులు చెల్లించవలసిందని దావాచేశారు లండన్ హైకోర్టు అక్టోబరు 12 వ తేదీని మళ్ళీ సమావేశం కాగానే ఈ విషయమైన దరఖాస్తును సమాలోచించగలదని తెలుస్తున్నది. లండన్‌లో నైజాముతరఫున వ్యవహరిస్తున్న న్యాయవాదులు తమకు నవాబ్ మోయిన్ దగ్గిరనించి సమాధానం ఏదీ రాలేదని అన్నారు. ఈన్యాయవాదులు మోయిన్ నవాజ్ జంగ్‌కు లండనులో తన తరఫున న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవలసిందని వ్రాశారు. దీనివల్ల పని చాలా సులభం అవుతుందని నైజాము న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

నైజాముతరఫున లండన్‌లో వ్యవహరిస్తున్న న్యాయవాదులు మోయిన్‌నవాజ్ దగ్గిరనుండి సమాధానం ఏదీ రాలేదుకనుక హైకోర్టు ఆదేశం రాయబారకార్యాలయం ద్వారా పంపవలసివస్తుందని అన్నారు. హైకోర్టులో ఈవిషయమై దరఖాస్తు పెట్టడం కోర్టులోజరగడట. న్యాయమూర్తి తనగదిలో ఉన్నప్పుడు ఈదరఖాస్తు దాఖలు చేస్తారని తెలుస్తున్నది.

మలయా ప్రధానమంత్రి పదవీ విరమణ

సింగపూరు, అక్టోబరు 6:—మలయా సంస్థానాధిపతులతో అభిప్రాయభేదం రావడం వల్ల టాటోఆన్‌బిన్ జఫార్, అనే మలయా నాయకుడు తన ప్రధాన మంత్రి పదవినించి విరమించుకున్నట్లు తెలుస్తున్నది.

ఇతడు ఈ మధ్యనే జహోరు సుల్తానుకు తన రాజీనామా అభిప్రాయం తెలియజేశాడు.

ప్రధాన మంత్రి జహోరు భిన్నప్రదేశాల్ల రాజకీయాల్లో కలగజేసుకో కూడదని సుల్తాను ఆజ్ఞాపించడం వల్లనే తాను ఉద్యోగం పదవులకోలవిసి వచ్చిందని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రధానమంత్రి సుల్తానుకు వ్రాసిన రాజీనామా ఉత్తరం ఇల్లాగ ఉంది. "రాజీనామా ఇవ్వడంవల్ల నేను చిరకాలంనించీ వాంఛిస్తున్న ప్రజాసేవావకాశం నాకు లభిస్తుంది. ప్రధాన మంత్రి పదవి నిర్వహించే సమయాల్లో మీరు విధించే నియమాలవల్ల ఇది సాధ్యంకావడంలేదు."

సామ్రాజ్యవ్యతిరేక ప్రజాకాంగ్రెస్

లండన్‌లోసమావేశప్రారంభం

లండన్, అక్టోబర్ 7 : సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాకాంగ్రెస్ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది. బ్రిటిష్ పార్లమెంటు లేబర్ సభ్యుల్లో 22 మంది దీనిని ప్రతిపాదించారు. సమావేశం నాలుగు రోజులు జరుగుతుంది.

సమావేశకార్యక్రమంలో ముఖ్యాంశం యుద్ధంమీద ఆసియా, ఆఫ్రికా,యూరప్ లసోషలిస్టు, ప్రజాస్వామిక సంస్థల ప్రతినిధులకమిటీ ప్రతిపాదించిన ప్రకటన ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న రాజకీయమూలకు రెండింటికీ, వాటి యుద్ధ ప్రయత్నాలకూ ప్రజలు దూరంగా ఉండవలెనని ఆప్రకటన నిర్దేశిస్తున్నది.

భారత సోషలిస్టు పార్టీ విదేశాంగ కార్యాధికారి డా॥ రామమనోహర్ లోహియా, కార్య వర్గ సభ్యుడు పి. పి. వర్మ భారత రాజ్యాంగ పరిషత్సభ్యుడు తాజముల్ హుసేన్ గార్లు సమావేశంలో భారత ప్రతినిధులుగా పాల్గొంటున్నారు.

చందనతైలం ఎగుమతిపై నిషేధం తొలగింపు

మదరాసు, అక్టోబరు 8: చందనతైలము ఎగుమతిపైగల నిషేధమును ఇండియాప్రభుత్వము తొలగించివేసినదని ఆటవీశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు విలేఖరులకు తెలిపిరి.

నిషేధమునకుపూర్వము చందనతైలము ఎక్కువగా బెల్జియం, ఫ్రాన్సు దేశములకు ఎగుమతి అవుచుండెను. దరిమిలాఇండియా నుండి అమెరికాకుకూడ ఎగుమతి హెచ్చు అయినది.

పుష్పగిరికి సమీపముగా కర్నూలు-కడప కెనాలుకట్టపరదలవల్ల గండ్లు పడిపోయిందున చెన్నూరు, ఆ పరిసరముల గ్రామములో యంగు ప్రజలెల్లరు పానశాలకు దగ్గర అభాసు చేయుచున్న దృశ్యము.

ఇండొనీషియా సైనిక నౌకాబలాలు

హేగ్ రౌండు టేబిలు సమావేశంలో నిపుణుల పరిశీలన

హేగ్, అక్టోబరు 7:—హేగ్‌లో ఇండోనీషియా భవితవ్యాన్ని నిర్ణయించడానికి జరుగుతున్న రౌండు టేబిలు సమావేశానికి చెందిన ప్రవీణుల సంఘాల వారు ఇండోనీషియా భావిసైనిక నౌకాబలాలను గురించి పరిశీలించడానికి నేడు సమావేశమైనారు. వారి పని చురుకుగా సాగుతున్నట్టు డచ్చి ప్రతినిధి ఒకరన్నారు. సైనికసంఘం తాలూకు ప్రతినిధి వర్గనాయకులతో సారథ్య సంఘం వారు చర్చలు జరుపుతారట.

ఈ వారంలో రెండవ రౌండు టేబిలు సర్వసభ్య సమావేశం జరుగదనీ ఉభయ పక్షాలకూ మరికొంత సమాధానం కురిసిన దాకా ఆగుదామనీ, నేని పక్షంలో అనవసరమైన ఆశలు కలుగుతవనీ ప్రతినిధి వర్గాల వారు భావిస్తున్నారనీ తెలుస్తున్నది.

సమావేశం పోకడపరించి అధికారప్రకటనలు లేని కారణంచేత సమాలోచనలు విఫలమవుతున్నవనే భావం కలగరాదని ప్రతినిధి వర్గాలవారు ఆదుర్దా పడుతున్నారట.

శాంతి సమయంలో ఇండోనీషియా సైనికబలం 10 డివిజను లుంటుందని ఇండోనీషియా రిపబ్లికు రక్షణ మంత్రి జోగ్జకర్తానుండి వెలువడిన వార్తలపై సైనిక ప్రతినిధు లెట్టి వ్యాఖ్యానము చేయలేదు.

ఇండోనీషియాలోని రిపబ్లికను సేనలున్నూ, డచ్చివారి కింద ఉండిన ఇండోనీషియా సేనలున్నూ నాలుగేళ్లు ఒకదానితో ఒకటి పోరాడినవి. వీటి సమీకరణ ఏ విధంగా జరగాలనే విషయమై డచ్చివారు చాలా ఆదుర్దాగా వున్నారు. ఈ రెండు సేనలూ శాంతికాలంపాటు వేర్వేరు నాయకత్వాల కింద ఉండాలనివారి భావం.

ఇది ఇండోనీషియా వారి కిష్టంలేదు. ఇండోనీషియా ఫెడరలు సైన్యమంతా ఏకనాయకత్వం కింద వుండకపోతే భద్రత సాధ్యం కాదని వారి భయం. భద్రతా సమన్వయకర్తను ఏర్పరచాలని వారు వాంఛిస్తున్నారు.

మీనహాస్సా, డచ్చిటిమోర్, తపలీ, బెంకూలెన్, సుమత్రా మొదలైన ప్రాంతాలకు చెందిన ప్రత్యేక వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి సెదర్లాండ్సుకూ భావి ఇండోనీషియా రిపబ్లికకూ సంబంధాలు నిర్ణయించాలని డచ్చివారిఆలోచన.

ఈప్రత్యేక వర్గాల అభిమతాలను పైవారంలో ఒక ఉపసంఘంవారు విచారిస్తారు, దీని కొరకు నాలుగు రోజుల సమావేశం జరుగుతుంది.

అయితే ఇండోనీషియావారు ఈప్రాంతాలన్నిటినుంచీ, ఇండోనీషియా రిపబ్లికుతో చేరిపోతామని గట్టిగా కోరేవారిని రానింపవ గోరవచ్చును.

సైనిక వ్యవహారకమిటీకి చెందినమూడు వర్గాల నాయకులున్నూ జరిగిన కార్యకలాపాలను గురించి సారథ్య సంఘానికి నివేదించారు. సారథ్య సంఘంవారు దీనిపై ఎట్టి నిర్ణయాలూ చేయలేదట.

హాలండు ఇండోనీషియాలమధ్య ఎట్టి సైనిక ఒడంబడిక గాని జరుగరాదనీ, రెండు దేశాలమధ్యా సైనిక సహకారం ఏదైనా జరుగవలెనంటే ఆ విషయమై ఉభయదేశాలరక్షణమంత్రులుచూసుకోగలరనీ ఇండోనీషియావారుభావిస్తున్నారట.

సమావేశం చురుకుగా సాగడంలేదనీ, ఇంకా అనేక అంశాలపై చర్చ జరుగలేదనీ, ఉదాహరణకు సమావేశం ఆరంభమయిన నాటినుండీ ఇండోనీషియా రిపబ్లికను, ఫెడరలిస్టు వర్గాలవారు తయారుచేస్తున్న ఇండోనీషియా రాజ్యాంగ ముసాయిదా ఇంతవరకు పూర్తి కాలేదనీ డచ్చి ప్రతినిధి వర్గనాయకుడు వాన్‌మూర్సెనీస్ సమావేశానంతరం అన్నారు.

బీదరైతులకు వ్యవసాయ పరికరాలు

సగం ధరకు ఇచ్చుటకు ఏర్పాట్లు

మదరాసు, అక్టోబరు 7: కేంద్రీకృత గ్రామపునరుద్ధరణ కార్యక్రమము నకు ప్రత్యేకించిన 84 ఫిర్కాలు, కేంద్రములలోని బీదరైతులకు 1949-50 సం॥లో వ్యవసాయపరికరములను సగంధరకు ఇచ్చుటకు మదరాసు ప్రభుత్వం మంజూరు చేసినది. అయితే ఈఖర్చు ఫిర్కాకు వెయ్యి రూపాయలకు మించకూడదు.

అయితే పరికరములు ప్రత్యేకించబడిన ఫిర్కాలు, కేంద్రములలో సహకార సంస్థలద్వారా ఒక యకరము, మాగాణి మూడు యకరముల మెరకభూమిగల యజమానికిగాని రైతుకుగాని ఇచ్చెదరనికూడ ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

హరిజనులను స్వసమానులుగ చూడాలి

గ్రామపునరుద్ధరణశాఖ మంత్రి గౌ॥ బి. పరమేశ్వరనుగారు శుక్రవారం పరకవాకంలో యువజన భారతీయ సమితి వారు జరిపిన గాంధిజయంతి ఉత్సవాలం ఘపన్యసించుచు, గాంధి బోధలు నిజంగా అనుసరించదలచినవారంతా అడుగున పడియున్న హరిజనులను, నిరుపేదలయిన గ్రామస్థులను ఉద్ధరించుటకు దీక్షవహించాలనిరి. అట్లుచేసినపుడే జనసామాన్యానికి గాంధిగారు తెచ్చిపెట్టిన స్వరాజ్యం యొక్క అర్థంబాగా తెలుస్తుంది. కాంగ్రెసు ప్రభుత్వాలు మానవులంతా ఒకటే నన్నభావం వ్యక్తపరచి అందరినీ ఒకటిగా చూచుటకు తగిన సంస్కరణలు చేయుచున్నవి. వయోజన వోటింగు అధికారం అందుకు తోడ్పడగలదు. ప్రభుత్వ కృషికి దోహదమిచ్చుటలోగా, ప్రజలు గూడా హరిజనులందరు తమతో సమంగా పెంచుకోవాలి, అట్లుప్రవర్తించాలి" అని మంత్రిగారు హెచ్చరించిరి.

డా॥ చెరియన్, పట్టిమాసు అమ్మాళు, చిన్న అన్నామలైగార్లుకూడ సభలో ఉపన్యసించిరి.

ముగ్గురు ప్రముఖ కమ్యూనిస్టుల అరెస్టు

ఏలూరు, అక్టోబరు 7: పశ్చిమ గోదావరిజిల్లా స్పెషల్ బ్రాంచి సబిన్‌స్పెక్టరు ఆర్. వి. కృష్ణరావుగారు నిన్న చింతలపూడిలో, అన్నె వెంకటేశ్వరరావు, కారుమూరి సత్యనారాయణ, కంచెన విశ్వనాథం అను ప్రముఖ కమ్యూనిస్టులను అరెస్టుచేశారు. వారిలో వెంకటేశ్వరరావు ఏలూరు వాస్తవ్యుడు. కమ్యూనిస్టు డైటిస్టుగా ఉంటూ, సంవత్సరం క్రిందట రాజమండ్రి సెంట్రలు జైలునుండి యితరులతో కలసి తప్పించుకు పారిపోయి అప్పటినుండీ అదృశ్యుడుగా వుంటూ ఉన్నాడు రెండవ యతడు కారుమూరి సత్యనారాయణ చింతలపూడితాలూకా యర్రగుంటపల్లి వాస్తవ్యుడు. హైదరాబాదులో ప్రజావిరుద్ధ కార్యక్రమములందు పాల్గొనుచున్న ప్రసాద్‌దళము అనే కమ్యూనిస్టుదళంలో ప్రముఖసభ్యుడనీ, హైదరాబాదు సంస్థానంలోనూ, ఇండియాలోనూ అరాచక చర్యలలో పాల్గొంటున్నాడని తెలియవచ్చుచున్నది. కంచినవేళ విశ్వనాథం చింతలపూడి కాపునస్తుడు. (స్వ. వి)

చెన్నపట్నంపై ఇతరుల కెంత హక్కుందో ఆంధ్రులకూ అంతకంటే ఎక్కువ హక్కుంది

కార్పొరేషను కౌన్సిల్ సభలో తమిళవాదనను ఖండిస్తూ గుంటూరు నరసింహారావుగారి ప్రసంగం

చెన్నపట్నం, అక్టోబరు 8

చెన్నపట్నం తమిళరాష్ట్ర భాగమేనని మద్రాసు కార్పొరేషను తీర్మానించింది. (తీర్మానవివరాలు నిన్నటిపత్రికలో ప్రకటింపబడినవి) ఈ తీర్మానముపై చర్చ దీర్ఘంగా సాగింది. తమిళసభ్యులందరు చెన్నపట్నమేగాక తిరుపతి వరకూ తమదేనన్నారు. ఈగర్వి వివరములు దిగువ ప్రచురించబడినవి.

తాడులింగం మదల్యారుగారు, తీర్మానాన్ని ప్రతిపాదించుచు నగరంలో ప్రజల ఓట్లు తీసుకున్నచో 75% వంతు అరవలని తెలియగలదనియు, తిరుపతివరకు అరవరాష్ట్ర పరిధిలోనున్నట్లు తమిళ సాహిత్యం, దేవాలయ శిల్పనిదర్శనములు తెల్పుచున్నవనియు నుడివిరి.

వేదరాజులు చెట్టిగారు, కార్పొరేషను ఎన్నికలు భాషారాష్ట్రవిభజన సూత్రంపై జరుగలేదని, మునిసిపలు వ్యవహారాలకు సంబంధించినది కాదనియు, వివిధసంఘాల మధ్య ద్వేషం పెంపొందించుటకు యీ చర్చ అవకాశ మిచ్చును గావున, చర్చ 87 సెక్షనుప్రకారం ఆక్షేపణీయమని సూచించిరి. గుంటూరు నరశింహారావు కూడ యిట్లే ఆక్షేపణ సూచించిరి.

మేయరు: చర్చ క్రమవిరుద్ధంకాదు. నేను తీర్మానమునకు అంగీకరించుటవల్లనే అది సక్రమమని ఎంచవలెను.

తీర్మానాన్ని బలపరుపబడినపిమ్మట జి. రాజమన్నారుగారు సవరణ ప్రతిపాదించి, యీ విషయం పెద్దవాయకులు చర్చించుచున్నారు గావున, నగర పరిపాలనకు మాత్రమే సంబంధించిన యీ సభలో యీ విషయం చర్చింపనవసరం లేదనియు, కొందరువ్యక్తులు తమనాయకత్వం నిలుపుకొనుటకొరకు యిటువంటి విభజన ఆందోళనలు లేవనెత్తుచున్నారనియు, మదరాసు నగరాన్ని విభజించరాదనియు చెప్పిరి.

శ్రీ గుంటూరు నరసింహారావుగారు సవరణను బలపరచుచు, ఓటింగుఫలితం ముందుగానే ఊహించవచ్చును. కాని దానివల్లగల ప్రమాదంగూర్చి తాము చెప్పకతప్పదనిరి. "నదరంలో అనేక భాషలవారు కలసిమెలసి యున్నారు. నగరంపై తమహక్కులు నిలుపుకొనుటకు అరవలు ఆంధ్రులుకూడా తీవ్రప్రచారము చేయుచున్నారు. అరవనాయకులు కొందరు ఉద్రేకపూరితములగు ఉపన్యాసాలు యిస్తూ "మదరాసు విడిచిపొండ"ను ఉద్యమం లేవదీస్తామంటున్నారు. అహింసలో శిక్షణపొందినమనం, జాతిపిత ఇంగ్లీషువారి నితిరుమటకు పయోగించిన సాధనం, యింకోవిధంగా ఉపయోగించదలచుట శోచనీయం. అరవలు ఆంధ్రులు ఒండొరులు శత్రువులనే భావం ప్రచారంచేయుట మహాపరాధ మగును.

"నగరాన్ని పూర్తిగ అరవలకే యుండాలనేవాదం చరిత్ర, రాజకీయ వాణిజ్యార్థికరిత్యా నిలవదేకాదు. 300 ఏండ్లక్రితం మదరాసు పెద్దవూరు కాకముందు ఎవరు పాలించినా అదంతే ముఖ్యమయినదికాదు. అపుడు చింతాద్రిపేటలో ఆంధ్రులు, పాంతోములో అరవులుగూడ పాశ్చాత్యులతో వర్తకం చేసియుండవచ్చు. నగరాన్ని సృష్టించినిర్మించి పెంపొందించినగి. ఆంధ్రులు అరవలు కూడ నగరంలో యితరభాషలవారు కూడ తోడ్పడిరి. కనుక నగరం అందరిసొత్తు.

"జనసంఖ్యయే ప్రధానంగా పెంచరాదు. అందున్న ఆంధ్రులు అరవలేగాక యితర భాషలవారి భావిస్థితిగూడ గమనించాలి. యుద్ధానికిపూర్వం, మదరాసును ఆంధ్రులకు విడిచి తమిళరాష్ట్రం ఏర్పాటు చేయుమనే అరవలు కోరియుండిరి. నగరంలో యితరభాషల వారందరిసంఖ్య అరవలకన్న ఎక్కువ. ఇటీవల చుట్టుపట్ల గ్రామములు కార్పొరేషనులోచేర్చుటచే అరవలసంఖ్య ఎక్కువయింది. ఆంధ్రులు ఎక్కడకుపోయినా అదటివారితో కలసిమెలసిపోతారు గనుక అరవలతో కలసిపోయిరి. మనకాన్సిలు సభ్యులలోనే తెలుగుమాత్రుభాషగాగల్గినవారు, నివాదాలువచ్చినపుడు అరవలమనేవారెందరోగలరు. కనుక భాష విజ్ఞానాలనుమాత్రమే చూచి, నగరంపై ఆంధ్రులకు హక్కు లేదనందు.

"నగరం రాజకీయ జీవితంలో ఆంధ్రులకున్న ప్రాముఖ్యత అరవలకులేదు. అరవలు వేదారణ్యం పాలిపోతే నగరంలో ఉప్పు సత్యాగ్రహం ప్రకాశంగారు నడిపించిరి. శ్రీమతి దుర్గాబాయిగారు నడిపించిన అసాధారణమయిన త్యాగంతో గూడిన వ్యక్తిసత్యాగ్రహం, దేశభక్తులెవ్వరు మరువజాలరు. నగర చరిత్రలో సాంబమూర్తిగారి రాజకీయచర్యలు ప్రధానాంశాలు. సైమన్ కమిషను బహిష్కరణపుడు అరవలేమయిరి?

పాతికేండ్లక్రితం నగరంగూర్చి ఆంధ్ర అరవజిల్లా కాంగ్రెసు సంఘాలకు తగవు రాగా, రాజేంద్రబాబుగారు రెండింటికి చెరిసగం హక్కిచ్చివలెనే, నగరంపై ఆంధ్రుల హక్కుగుర్తింపబడినది.

"శాసనసభకు నగరప్రాతినిధ్యం చెరిసగం గలదు. కార్పొరేషను ఎన్నికలలో నిరిటివరకుఉభయులుకలసి స్థానాలుపంచుకొని ఎన్నుకొనేవారు. నిరుటే అరవ కాంగ్రెసు సంఘంవారు సహకరించనందున, కాంగ్రెసు అభ్యర్థులు నిలవలేదు. అరవలు సరివాద్దు సంఘంపెట్టి, నగరంపై తమహక్కు నిలపెట్టుకొను సమస్యపైనే పోటీ చేయుగా, ఆసంఘం అభ్యర్థులు ఎందరు గెలిచిరో చూచుకోండి. అరవల హక్కు స్థిరపరచుకొన, అరీతిగా విఫలులయిరి.

"ఇప్పటికి వ్యాపారమంతా అరవేతరులచేతిలోనే 75%వంతుగలరు. చివరకు కాఫీ హోటళ్ళు పెత్తనంగూడ అరవవారిచేతిలోనుండి యితరులకు పోతున్నది. కార్పొరేషను రాబడి ఎక్కువ అరవేతరులనుండే వస్తున్నది. పెందటి తెలుగుపత్రికను జాగేశ్వరరావుగారు మదరాసులోనే స్థాపించిరి. ధర్మసంస్థలన్ని తెలుగువారిచ్చినవే.

"అరవలనుసరించుచున్న పద్ధతులు న్యాయంగా లేవు, క్రమేపి పాఠశాలలలో తెలుగు తీసివేసిరి.

"నగరాన్ని ఆంధ్రులకు అరవలకు పనుట్టగానుంచే మాచవ బాగున్నది. అట్లన్నందువ ఆంధ్రులబలం తక్కువ గనుకనే అట్లంటున్నారని అరవలంటున్నారు. నగరంలో వున్న వివిధభాషలవారికి యిబ్బందికలుగకుండునట్లు, వారు విడచిపోవలసిన అవసరం లేకుండా, అనుకూలంగా నగరాన్ని విభజించాలి. కాదన్నచో నగరాన్ని కేంద్రప్రభుత్వం పరిపాలన క్రింద నుంచిన బాగుండును. అపుడు నగరప్రాముఖ్యత చెడదు. అందరు ఐకమత్యంతో మండవచ్చును. ఆంధ్రులు అరవలు ఇతమతమ రాష్ట్రాలకు ముఖ్యపట్నములనుబేరొక చోట వృద్ధిచేసుకొనుచు నగరంలో వ్యాపారం చెడకుండ చూచుకోవచ్చును. పన్నులభారం కూడా యిపుడున్నంతే యుండును" అని నరసింహారావుగారు నుడివిరి.

తరువాత భాష్యం చెట్టిగారు ఆంధ్రులు మదరాసు విడచిపోవాలనుట ధర్మం కాదనిరి. కె. వెంకటస్వామి నాయుడుగారు ఆంధ్రులు మదరాసు పూసెత్తుకోరాదనిరి.

డా॥ కృష్ణస్వామి, జీవరత్నం, శివజ్ఞానగ్రామణి, కన్నప్పరు మున్నగువారు మదరాసు అరవలకే ఉండాలను ఉద్రేకపూరితమగు ఉపన్యాసము లొసంగిరి.

వరద బాధితులకు సహాయము

గుంటూరు జిల్లాకాంగ్రెస్‌చే డివిజన్ కమిటీల ఏర్పాటు

తెనాలి, అక్టోబరు 6: గుంటూరుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారు నిన్న నిచ్చట ఆలపాటి వెంకటరామయ్యగారి అధ్యక్షతను సమావేశమై కృష్ణా వరద బాధితులకు సహాయముచేయుటకు డివిజన్ కమిటీలను నియమించిరి.

తెనాలి డివిజనుకు నన్నపనేని వీరయ్య, కాసరనేని అంకినీడు, ఈపని అప్పిరెడ్డి, కొండూరి సీతారామయ్య, నాగళ్ళ శివరామకృష్ణయ్య, ఆనుశురామిరెడ్డి, యార్లగడ్డ వెంకటకృష్ణయ్య, గుంటూరు డివిజనుకు వెల్లంకి వెంకటరత్నం, గుంటుపల్లి సూర్యనారాయణ, పోసాని ప్రకాశరావు, మేడూరి నాగేశ్వరరావు, గోళ్ళపూడి దాసయ్య, బూతుమూరి సత్యనారాయణ రెడ్డి, సైకం శ్రీరామరెడ్డి, కందికట్ల నరసింహారావు; ఒంగోలు డివిజనుకు.—సాగి విజయరామరాజు, మంతెన వెంకటరాజు, ఊటుకూరి రామయ్యశ్రేష్ఠి, పోతుల సెంకట నరసయ్య, చింతా రామచంద్రారెడ్డి, మండవ వెంకటసుబ్బయ్య, రొండా వారపరెడ్డి, షేక్ గఫీసాహెబు, ముప్పానేని మాణిక్యాలరావుగార్లను నియమించిరి.

పై కమిటీలకు అధ్యక్ష, కార్యదర్శులే అధికారబాధ్యతలు వహించెదరు. ఆయా డివిజన్ శాసనసభ్యులుకూడా పై కమిటీలలో సభ్యులుగా నుండెదరు. ఆయా డివిజన్ రెవిన్యూ అధికారుల సహాయమును కోరుతూ తీర్మానించడమైంది.

వరద బాధితులకు ప్రభుత్వము, తెనాలితాలూకా బిల్లర్సు అసోసియేషన్‌వారు చేసిన సహాయమునకు వారిని అభినందించుచు తీర్మానించిరి.

జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు వారిని ఎక్కువమందిని ఎన్నుకొన్నందుకు వోటర్లకు కృతజ్ఞత తెలుపుచు తీర్మానించిరి.

కాంగ్రెసు అభ్యర్థులుగా విజయమొందిన జిల్లాబోర్డు సభ్యులు తమ ధరావతు రుసుమును జిల్లా కాంగ్రెసు సంఘమునకు విరాళముగా యివ్వవలసినదిగా కోరుచూ తీర్మానము చేసిరి.

పూర్వపు కనుటివారి లెఖ్ఖలు తనిఖీ చేయుటకు నియమింపబడిన ఉపసంఘం వారు ఇంకొకనెల గడువు కోరినందున ఇవ్వడమైనది.

కంభం తాలూకాలో వరదలవల్ల నష్టం

కర్నూలు జిల్లాకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల ప్రకటన

కర్నూలు, అక్టోబరు 5: ఈ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు నాయకంటి శంకరరెడ్డి, సహాయకార్యదర్శి పైడాని సత్యనారాయణగార్లు కంభం తాలూకాలో ఇటీవలి తుఫానువర్షాధిక్యములవలన దుర్భర పరిస్థితి యేర్పడినదనియు, రాష్ట్రమంతటికీ పెద్దదైన కంభరచెరువు సుమారు 8 సంవత్సరములుగా నిండనది ఈ వర్షములో నిండుటయేగాక మెరవలో 8 ఆడుపెల నీరుపారి, పెద్దనాల్వకాల్వ, చిన్నాల్వకాల్వ, టిప్పుపాలెం, లింగాపురం, మొహిద్దీనుపురం, బోగోలు, కందుకూరు మొదలగు గ్రామములకు నీటిలో మునిగి పేసినదని ఆగ్రామస్థులు యితరగ్రామాలకు ప్రాణాలు రక్షించుకొనుటకై పారిపోయిరనియు, కొంతకొంత యిండ్లపై తెచ్చుకొనుటకై సిద్ధముగానుండిన సుమారు 20,000 బస్తాల ధాన్యము గంగపాలు అయినదనియు, యిండ్లలో నిల్వయుండిన సుమారు 1000 బస్తాల ధాన్యమునకూడ యిదేగతి పట్టినదని మూడుగ్రామాలలో సుమారు 200 క్రైస్తవ, హరిజనులయిండ్లు నామరూపాలు లేకపోయినవని నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు తెలిపిరి.

గుండ్లకమ్మ, జంటలేరు నదులపైనున్న ఆనుకట్టలపై నీరుపారి సుమారు 600 ఎకములబరిపంట పాడయినది. యెఱ్ఱపాలెం మొహిద్దీనుపురం గ్రామములలో నున్న భూములయందు యిసుక మేటవేసి పదరు భూములను కొద్దిసంవత్సరాలువరకు వ్యవసాయమునకు పనికాకుండా పోయినది. యీ నోటీసువరకు ఆ భూములలో మూడు అడుగులపైబడి నీరు నిలిచియున్నదనిరి. గుండ్లకమ్మ జంటలేరు ఆనకట్టలను సత్వరం మరమ్మత్తుచేయనియెడల 650 ఎకరాల భూమి పోసుబడిక్రింద తెచ్చుటకు వీలు లేదు. లింగాపురం చెరువు తెగినందువల్ల 100 ఎకరాల పంటపాడైనది. అనేకవేల పండ్లతోటలు, తమలపాకులతోటలు నష్టమై పోయినవి. ప్రభుత్వము ఈ విషయమై శ్రద్ధవహించి గుండ్లపడిన చెరువులు ఆనకట్టలను తక్షణం మరమ్మత్తుచేసి రైతులకు యింకొకట్టుకొనుటకు కలవ, తక్షణకు ధాన్యమును, పనిలేనికూలీలకు పనికల్పించవలెను. అని వారు నుడివిరి.

ఈ 6 కి రాత్రి, సత్యనారాయణగార్లు జిల్లాకలెక్టరు బి. బి. చలపతి మొదలగు ఉన్నతాధికారులను కలుసుకొని ఒకవిజ్ఞప్తిని సమర్పించిరి. జిల్లాకలెక్టరు ఈనెల 11 వ తేదీ ఎగ్జిక్యూటివు ఇంజనీయరుతో కంభం తాలూకాకు వచ్చి అన్నియు స్వయముగా చూచి తగుచేర్పాటులు చేసెదమని తెలిపిరట.

నర్సాపురంలో బియ్యంకొరత

గత వారంరోజులనుంచీ నర్సాపురంలో బియ్యంలేవు. ఈ ఉదయంనుంచీ కొట్లమీద బియ్యం కనుపించాయి. ఈ సంగతి తెలిసి ప్రజలు తండోపతండాలుగా కొట్ల వద్దకు గుమిగూడారు. 200 బస్తాలు 1 గంటలో అమ్ముడుపోయినవి—ఈ సందర్భములో కొట్లవారికి—పౌరులకు మధ్య కొట్లాట జరిగింది. వెంటనే పోలీసులువచ్చి యిద్దరిని ఎరస్టుచేశారు—నర్సాపురం తాలూకా బిల్లులలోకాని, వర్తకులవద్దకాని, బియ్యంలేవు ఈ విషయం తాలూకా సప్లయి ఆఫీసరుగారితో చెప్పుకోగా జిల్లా సప్లయి ఆఫీసరుగార్కి వ్రాసి వెంటనే సరుకు తెప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు.

నెల్లూరులో దొంగతనములు : పోలీసులపై దౌర్జన్యం

నెల్లూరు, అక్టోబరు 2: పాలూరు సుందరం, కనుపూడి రాఘవయ్య అను వారలను, జేబు దొంగతనము చేసిన నేరమునకు, పోలీసులు అరెస్టుచేసి నవాబు పేట పోలీసుస్టేషనుకు తీసుకొనిపోవుచుండగా, దారిలో తీనగలవీధివద్దకొందరు రాళ్ళతోను, కర్రలతోను, పోలీసులను కొట్టి, అరెస్టు అయిన యిద్దరినీ విడిపించుకొనిరి. నిందితులు ఇద్దరు పారిపోయిరి. దెబ్బలుతిన్న పోలీసువారు ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నారు. వారిస్థితి అందోళన కరముగ నున్నదనుచున్నారు.

దరిమిలాను పోలీసువారు దర్యాప్తుచేసి, చినపాలూరు రమణయ్య, పొ. శంకరమ్మ, కె. సత్యమ్మ, పాలూరి రామమ్మలను పోలీసువారినికొట్టినందుకు, జైదీలను విడిపించినందుకు అరెస్టుచేసిరి. వీరిపై చార్జి షీటు దాఖలు అయినది.

నెల్లూరు రాజవీధిలో ఒకయింటిలోని ఒక పశిపాపను వారి నౌకరు ఎత్తుకొని ఆంజనేయస్వామి దేవాలయము ప్రక్కకు పోగా పిల్లవాని మొలలోని బంగారు మొలతాడును ఎవరో కత్తిరించారట. దొంగ దొరికినాడు. మొలతాడు దొరికినది. ఆవీధిలోనే మరియొక యింటిలోని ఎలెక్ట్రిక్ బల్బులు, గడియారము దొంగలింపబడినవి. ఒకన్యాయవాది తల్లి కట్టెలకుపోగా ఎవరో నోటు అపహరించెనట. పై రెండు ఇన్సులుకూడ న్యాయవాదులవే.

పులివేషములు

విజయదశమినాడు ఇక్కడ లైసెన్సు లేకుండా పులివేషములు వేసుకొనుచున్న 13 మందిని పోలీసువారు అరెస్టుచేసి వీరిని రాపూరు తీసుకొనిపోయిరి.

చోరీ అయినసొమ్ము పట్టుబడుట

హిందూపురం, అక్టోబరు 4: ఈ తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఇ. భీమారావుగారు, వేములపల్లెలో రాములమ్మ అనువామె ఇంటిలోజరిగిన దొంగతనమునుగురించి దర్యాప్తుచేసి చోరీ అయిన ఆస్తినంతను పట్టుకొన్నారు. ఈ సందర్భమున అడేగ్రామమునకు చెందిన బడిగి సిద్దప్ప అనునతనిని అరెస్టుచేసిరి.

కొండగేపల్లి గ్రామములో కాశింబీ యను నామె ఇంటిలోజరిగిన చోరీ విషయంలో, కురుబ అంజినప్ప, బోయ నంజప్ప అనువారలపై పోలీసులు కేసు దాఖలుచేసిరి. చోరీఅయిన ఆస్తిలో కొంతభాగం దొరికినది. ఈ కేసునుకూడ భీమారావుగారే దర్యాప్తుచేశారు.

అద్దెకు తెచ్చినసైకిలు అమ్ముకొన్న నేరం

హిందూపురం, అక్టోబరు 8: స్థానిక పోలీసులు టి. యస్. శ్రీనివాసయ్య అనునతనిపై ఇండియన్ పీనలుకోడు 406 సెక్షనుప్రకారం కేసుపెట్టారు. నిందితుడు యస్. ఏ. రహీము అనునతనివద్ద ఒక సైకిలును బాడుగకుతెచ్చి యస్. యస్. యస్. లక్ష్మయ్య అను జవుళివర్తకునికి అమ్మివాడని ఆరోపింపబడెను. పోలీసువారు ఈ జవుళివర్తకునినుండి సైకిలును వశపర్చుకొనిరి. నిందితుడు జామీనుపై విడుదలఅయ్యెను.

130 గాలన్ల పూట పట్టుబడుట

11 మంది అరెస్టు

పొన్నూరు, అక్టోబరు 2: పోలీసు సర్కిలు యిన్‌స్పెక్టరు, మద్యనిషేధ సబ్ యిన్‌స్పెక్టరు నిన్న తెల్లవారుఝామున రిజర్వుదళ సహాయంతో, మామిళ్లపల్లి గ్రామరమీద దాడిసలిపి, సుమారు 130 గాలనుల పూట, పూటబానలు, తడితర పరికరములు, 2 డ్రాములు కాపుసారాయి, పట్టుకొని 11 మందిని అరెస్టుచేసిరి. ఇద్దరు పరారైనారట.

పోకూరి కాశీపతిగారి ఆశు, చిత్రకవితా ప్రదర్శనము

హిందూపురం, అక్టోబరు 3: స్థానిక సాహితీసమితి వారి ఆధ్వర్యమున నిన్న సాయంకాలం గడ్వాల ఆస్థానకవి బ్రహ్మశ్రీ కవిసింహ పోకూరి కాశీపతి అవధానులుగారి ఆశు, చిత్రకవితా ప్రదర్శనము జరిగెను. కవిగారిని మేళతాళములతో సభకు తోడ్కొనివచ్చిరి. విద్వాన్ శ్రీ చిన్నమణుతూరు రామారావుగారు పరిచయ వాక్యములు పలుకుచు ఆశు, చిత్రకవితా ప్రదర్శనము, తత్ చమత్కృతి, మొదలైన విషయములను గురించి ముచ్చటించిరి. తరువాత కాశీపతిగారు గడ్వాల ఆస్థానములో తమ యనుభవములు, తమ రచనలు మొదలైన విషయములనుగురించి సుదీర్ఘముగ వివరించిరి. కవిగారు నిరోష్ఠ్య, నిర్వచన మొదలైన స్వచ్ఛాంధ్రకవితా భాగములను చదివి వినిపించిరి.

మధ్యలో కొండారెడ్డిగారు (కందుకూరు) ఒకటి రెండు పద్యములు పేర్కొని, ఒకపద్యములో మూడు పాదములు సంస్కృత భూయిష్ఠమైన పదములతోను, మరొక పద్యములో మూడు పాదములు తెలుగు పదములతోను, మిగిలిన యొకపాదము సంస్కృత భూయిష్ఠమైన పదములతోను ఉన్నవని చెప్పుచు, సంస్కృత భూయిష్ఠమైన పదములను అచ్ఛాంధ్ర పదములతోను, తెల్గుపు పదములు గలవానిని సంస్కృతపదములతోను మార్చి, అర్థము చెడకుండా, ఛందోబద్ధముగ వుంచి చెప్పగలరాయని కవిగారిని ప్రశ్నించిరి. అందుపై సభలో కొంత గల్లంతు ప్రారంభమైనది. కొందరు లేచిపోయిరి. కొండారెడ్డిగారు కవిగారిని, ఆశు, చిత్రకవిత—అవగా ఆశుకవితతోనే చిత్రకవితను సహచేర్చి చెప్పగలరా యని యడిగిరి. ఆప్రశ్నకు జవాబుగా కవిగారు ఆశు, చిత్రకవితలు వేరు వేరుగ చెప్పుటకు సాధ్యముకాని, చేర్చిచెప్పుటకు అసాధ్యమని నుడివిరి. అందుపై సభికులు కొంతమంది, ఇంతమాత్రం చెప్పజాలని వారు కరపత్రములో అసుచిత్ర కవితా ప్రదర్శనము గావింతుమని ఏల ప్రకటించితి రని కవిగారిని ప్రశ్నించిరి. కరపత్రములో ప్రకటితమయిన విధానం సరియని, సరిగాదని సభికులలో వాదోపవాదములు చెలరేగినవి. ఇంతలో దుర్భాక కృష్ణయ్యగారు సభను సమాప్తి గావించినట్లు ప్రకటించిరి. సభలో మరల గల్లంతు ప్రారంభమైనది. గబ్బట మృత్యుంజయ శాస్త్రిగారు లేచి ఇది ప్రజాప్రభుత్వకాల మనియు, సభికులకు ప్రశ్నలడుగుటకు సర్వాధికారములు గలవనియు, ప్రశ్నలకు జవాబులు చెప్పుట జవాబు చెప్పువారి ఇష్టముపైనే ఆధారపడి యుండుననియు వచ్చిన ప్రధానాతిథిని (కవిగారిని) సన్మానించవలసిన సమయములో సభికుల యభిప్రాయములు తెలుసుకొనక సభ నీవిధముగా సమాప్తి చేయుట భావ్యముగాదని తెలిపి, సభలో కవి సన్మానము జరుగునని ప్రకటించినమీదట, సత్యసాధనసంఘము తరపున కె. పి. వెంకటసుబ్బయ్యగారు శాలువను, విశ్వకర్మసంఘసభ్యులుసాహితీ సమితి తరపున నూటపదహార్లు కవిగారికి సమర్పించిరి.

తరువాత మహాకవి రెడ్డి భీమరావుగారు కొన్ని పద్యములను వినిపించిరి.

(స్వ. వి.)

కట్టానంజప్ప శ్రేష్ఠిగారి వితరణ

హోసపేట, అక్టోబరు 3: ఈవూరి మరాఖు వర్తక ప్రముఖులలో నొకరగు కట్టా నంజప్పశ్రేష్ఠిగారు యాత్రీకుల సౌకర్యార్థమును, ప్రజోపయోగార్థమును కట్టించనెంచిన ధర్మసత్రమునకు కల్యాణమంటపమునకు విజయదశమినాడు స్థానిక డిస్ట్రిక్టు మునిసిఫ్ వెంకటరంగయ్య శ్రేష్ఠిగారు శంఖుస్థాపన జరిపిరి. నంజప్పశ్రేష్ఠిగారు, తాముగావించెడి సత్కార్యములు శాశ్వతముగా నడుచుటకుగాను వీని పోషణార్థమై పదు వారు బికరముల తరీజమీనును హోసపేట పట్టణమునందున కొన్నియిండ్లును యిచ్చి ఒక ట్రస్టుబోర్డును ఏర్పరచివారు. వీరు గావించిన దానము దాదాపు ఒకలక్షరూపాయలనవచ్చును.

ఇచ్చటి దివ్యజ్ఞాన సమాజములో 1. వ. తేదీన అనిబిసెంటమ్మ జన్మదినోత్సవము జరిగెను.

ఇచ్చటి తుపాకులతోటాలు, వాని మందువగైరా వ్యాపారము చేయుచుండిన ఒక ప్రసిద్ధవ్యాపారి యింటిని పోలీసులు పరిశోధించగా ఉండవలసిన నిలవకన్న, ఎన్నియో రెట్లు అధికముగా తోటాలు మందునుండు వగైరాలు, వానిని తయారుచేయు పరికరములు దొరకుటచే, అతనిని అరెస్టుచేసి తరువాత జామీనుపై వదలిరి.

విశాఖపట్నానికి గవర్నర్ జనరల్ రాక

డిసెంబరు మొదటివారంలో

విశాఖపట్నం, అక్టోబరు 7: ఇండియా గవర్నరు జనరల్ సి. రాజగోపాలాచారి గారు డిసెంబరునెల మొదటి వారంలో విశాఖపట్నం వస్తున్నారు. ఆయన డిసెంబరు 5 న యిక్కడకువచ్చి 6 వ తేదీన ఉండి 7 వ తేదీన మద్రాసు వెళ్లుతారు. అక్కడనుండి 9 వ తేదీన ఢిల్లీ వెళ్లుతారు. ఇక్కడ ఉండేకాలంలో ఆయన కార్యక్రమాన్నిగురించిన వివరాలేమీ యింకా తెలియలేదు. (స్వ. వి.)

తెనాలి తాలూకాలో 5 గురు కమ్యూనిస్టుల అరెస్టు

తెనాలి, అక్టోబరు 6: ఈ తాలూకాలోని పోలీసువారు నారా శ్రీనివాసరావు (చినపాలెం), బొర్రా సీతారామయ్య (రుగ్గిరాల), షేక్ బురుద్దిన్ సాహెబు, లాం రత్నం అను కమ్యూనిస్టులను అరెస్టు చేసిరి.

ఏకిళల పూడిలో నిన్న కమ్యూనిస్టుల ఇండ్లు శోధించి తాడిబోయిన చిన వెంకటేశ్వర్లును అరెస్టుచేసిరి.

తాడిపత్రి

తాడిపత్రి, అక్టోబరు 6: తాడిపత్రి తాలూకా తాడిపత్రికి 9 మైళ్ళ దూరములో వుండు చీమలవాగుపల్లెలో నిన్నటి దినం అనంతపురంనుంచి పోలీసు సూపరింటెండెంటుగారు 2 లారీలు రిజర్వు పోలీసులతో పోయి చీమలవాగుపల్లెలో 7 గురు కమ్యూనిస్టులను అరెస్టుచేసిరి. వారిని రిమాండులో వుంచినారు. ఇంకా వారువెతుకుతూవున్నారు. మొన్నటిదినం కూడ 1 మనిషి కమ్యూనిస్టును అరెస్టుచేసి ఇక్కడికి తీసుకునివచ్చినారు. వాండ్ల పేర్లు సరిగా తెలుపలేదు. ఇంకా చీమలవాగుపల్లెలో సోదాలు జర్గుతూవున్నవి.

విశాఖ జిల్లాబోర్డు ఎన్నికలు

ఉత్తర విశాఖజిల్లా ఇరిగేషను గ్రామపురోభివృద్ధి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ గేదెల చంద్రయ్య నాయుడు, పెండి కూర్మన్న గార్లు స్థానికస్వపరిపాలన శాఖామాత్యులవార్ని, ఇన్సెక్టరు ఆఫ్ లోకల్ బోర్డ్సువార్ని సందర్శించి జిల్లాబోర్డు నియోజకవర్గాల నియామకములలో 52 సీట్లు గలిగియున్న యే యితరజిల్లాల కంటె ఉత్తర దక్షిణవిశాఖల జనాభా యందు తగ్గిపోవు కారణాన ఒక్కొక్క జిల్లాకు 52 సీట్లు చొ॥ శాంక్షను చేయించవలసినదని కోరినారు.

కడప జిల్లాలో చక్కెర రేషన్

కడప, అక్టోబర్ 6: నిన్నటి వంటకును ఇచ్చట చక్కెర మార్కెట్‌లలో లేదు. దొంగ మార్కెట్ చక్కెర ధర పౌ॥ 3 రూపాయలకు ఎక్కినది. విశాఖపట్టణము నుండి 200 టన్నుల చక్కెర రెండు దినములలో ఈ యూరికి వచ్చును. జిల్లా అంతయు పంచి పెట్టుటకు ఏర్పాటు చేయబడి యున్నారు. కోటాలు నిర్ణయింపబడినవి.

కడప టవున్‌లో ఈ దినమే రేషన్ డిపోల ద్వారా చక్కెర పట్వాడా చేయుటకు ఏర్పాట్లు జరిగినవి. బియ్యము ఉపయోగించుకొను కార్డు హోల్డరుకు, పౌళియున్నూ మిశ్రము ధాన్యము వాడువారికి ½ పౌళియున్ను ఇచ్చుటకు ఏర్పాటు చేసియున్నారు. ఇది తాత్కాలిక ఏర్పాటు. విశాఖపట్టణము నుండి స్టాకురాగనే ఒక్కొక్క వ్యక్తికి రేషన్ కార్డుపై గల యూనిట్ల ననుసరించి చక్కెర ఇవ్వబడును.

తిరుత్తనిలో చక్కెర కరవు

తిరుత్తని, అక్టో: 5: ఇచ్చట చక్కెర దొరకుటలేదు. ఏదోకొద్దిగా దొరికినా పౌళి 13 రు. 2 మొదలు రూ. 2-8-0 వరకు అమ్ముచున్నారు. మిరియాలు మిరపకాయలు, చింతపండు వగైరా ఆహారపదార్థముల ధరలుగూడ అనుదినము విపరీతముగా పెరిగిపోవుచున్నందున ప్రజలు బాధలుపడుచున్నారు.

కర్నాటక రాష్ట్రం మైసూరుతో సహా

సర్దారు పటేలువద్దకు రాయబారం

ఢిల్లీ, అక్టోబరు 8: కర్నాటక యువజన మహాసభ, ప్రెసిడెంటగు కే. యస్. రుద్రప్పగారి నాయకత్వమున కర్నాటక యువజన రాయబార వర్గమొకటి నేడు ఢిల్లీకి విచ్చేసి భారత ఉపప్రధాని సర్దారు పటేలుగారిని వారి నివాసభవనములో సందర్శించి కర్నాటకరాష్ట్రము ఏర్పడవలెననియు దాని లో మైసూరు సంస్థానముకూడా చేరవలెననియు కర్నాటక యువకులను ఇతర అభ్యుదయపక్షము వారును కోరుచున్నారని విన్నవించిరి.

మదరాసువార్తలు

త్యాగరాయనగరు విస్తరణ

టౌనుప్లానింగ్ స్కీముకు కార్పొరేషన్ ఆమోదం

మదరాసు, అక్టోబరు 7: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సమావేశమునందు నిన్న సాయంకాలం మాంబలం టవును ప్లానింగుస్కీముటవునుప్లానింగుస్థాయిసంఘము వారు సిఫార్సుచేసిన ప్రకారం ఆమోదించబడెను. ఈ స్కీము కాలనిర్ణయంలేక వాయిదావేయాలని పోయినసెల తీర్మానించబడెను. ఆ తీర్మానం రద్దుచేసి స్కీము ఆమోదించాలని రాధాకృష్ణపిళ్ళగారు ప్రతిపాదించిన తీర్మానము నిన్న అంగీకరించబడెను. 2 గంటలు చర్చ జరిగెను. ఒకవ్యక్తి యొక్క ఆసికి నష్టము కలుగునని అన్యక్తి అభిమానించుటకు ఒక పార్టీవారు స్కీము వాయిదా వేయించుచున్నారని రాధాకృష్ణపిళ్లగారనిరి. అందుకు పలువురు ఆక్షేపించిరి.

దక్షిణ ఉస్మానురోడులో కొంత భాగం 60 అడుగులు వెడల్పుమాత్రమే యుండదగును. మిగిలినది 75 అ. వెడల్పు ఉండవచ్చునని కన్నమ్మపేటకు మూడ్లీ రోడునుండి రైలుఅంచురోడు నిర్మించాలని కమిటీవారు చేసిననివేదికను అంగీకరించబడెను.

సెక్రటేరియట్ ఆంధ్రసంఘం

సెక్రటేరియట్ ఆంధ్ర సంఘంవారు వరద బాధితుల సహాయార్థమై తెనాలి గుంటూరు నగరములలో నాటకముల ప్రదర్శింపబోవుచున్నారు. దసరా పండుగలలో ఏలూరు పెనుగొండలలో చంద్రగుప్తుని భీమవరంలో ఖిల్జీ రాజ్యపతనమును ప్రదర్శించి లక్షరూపాయలు వసూలుచేసినట్లు కార్యదర్శి ప్రకటించుచున్నారు. ఏలూరులో మేరయా థెరిసా గరల్ స్కూలుకు భీమవరంలో టి. బి. శానిటోరియమునకువర్సాపురంలో కాలేజికి ఇవ్వబడును. చంద్రగుప్తలో చాణక్యునిపాత్రను ఖిల్జీలో ఖిజీరుపాత్రను ధరించిన వి. కె. రామారావుగారికి రెండు సువర్ణపతకములును తదితర నటనటీమణులకు సువర్ణరజతపతకములు బహుమానముగా ఇవ్వబడినవి. సంఘమువారికి పెనుగొండలో ఇండికప్పులు ఇవ్వబడెను.

జవుళి టోకువ్యాపారులనుండి ధరావతులు

మదరాసు, అక్టోబరు 6: జవుళి టోకు వ్యాపారులు కట్టవలసిన ధరావతు మొత్తమును రు 2 వేలనుండి రు 2 వందలకు తగ్గించవలెనని మదరాసు ప్రభుత్వం నిశ్చయించినది. రు 2 వేలు ధరావతు చెల్లించిన వర్తకులు పెచ్చు మొత్తమును వాపసు తీసుకొనవచ్చును.

డివట్లపాలెం కొట్లాటలో గాయపడిన వ్యక్తి

మదరాసు అక్టోబరు 7: 2 వ తేదీన కడపజిల్లాలో ఉరట్లపాలెమునందు జరిగిన రయితుల తగవునందు పోలీసు కాల్పులలో గాయపడిన గు. గంగన్నను (22) పోలీసువారు నేడు తెచ్చి జనరలు ఆస్పత్రిలో చికిత్సకై చేర్చిరి.

మంత్రుల పర్యటన

మదరాసు, అక్టోబరు 7: ఆహారమంత్రి శ్రీ రోస్ విక్టోరియా సర్కారుజిల్లాలో అక్టోబరు మూడవవారములో పర్యటించెదరు. మంత్రిగారు అక్టోబరు 17 న విశాఖపట్నం, 18 కాకినాడ 19 పెద్దాపురం 20 రాజమండ్రి 21 మచిలీపట్నం 22 గుంటూరు 23 నెల్లూరు చూచుకొని జి. టి. ఎక్స్‌ప్రెస్‌లో ఆ సాయంత్రమునకు మద్రాసు చేరెదరు.

గ్రామోద్ధరణ మంత్రి శ్రీ బి. పరమేశ్వరన్ అక్టోబరు 9 న కారులో చిత్తూరు వెళ్లి మధ్యాహ్నం చిత్తూరుజిల్లా వ్యవసాయ కూలీల సమావేశమును ప్రారంభించి ఆ రాత్రికే మద్రాసు తిరిగి చేరెదరు.

ఉద్యోగవార్తలు

మదరాసు, అక్టోబరు 7: శ్రీ కె. యస్. ప్రకాశరావు, డిప్యూటీ కలెక్టరు, ఛటిండాలో ధాన్యసేకరణ ప్రత్యేక కార్యము పూర్తిఅయిన తరువాత బెల్లారిలో శ్రీవి డి. మాణిక్యమానికి బదులు లాండ్ అక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగ నియమించబడిరి.

చూళయి నివాసి ఒకడు గోవిందప్ప నాయకు పీఠియందు ఒక కంపెనీ వారికి 21 డజనుల కుటీపర పవుడరని చెప్పి విక్రయించి నందున, అరదు సుబ్బడాడి యున్నందున అరెస్టు చేయబడెను.

జనరలు ఆస్పత్రిలో వార్డులకు అక్షరజ్ఞానం లేనివారు పోవుటకు వీలుగా పేరులు మార్చి సెంబరులు వేసిరి. 16 వార్డులు దిరువను, తిక్కనని మేడపైన గలవు.

7 తేదీన సెంట్రలు స్టేషను వద్ద రైళ్లలో దొంగతనంగా తెస్తున్న బియ్యం 175 పడులు పోలీసులు పట్టుకొనిరి.

రత్నం మెమోరియల్ చదరంగపు పోటీలు

చెన్నపట్నం, అక్టోబరు 7: చెన్నపురి ఆంధ్రమహాసభవారి ఆధ్వర్యాన జరపబడుతున్న రత్నం మెమోరియల్ చదరంగపు పోటీలు నిన్న సాయంత్రం విక్టోరియా పబ్లిక్ హాలులో ప్రారంభమైనవి. లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు రామకృష్ణం రాజుగారు ప్రారంభోత్సవం జరిపారు.

మహాసభ ఉపాధ్యక్షులు ఆర్. మదన గోపాల్ నాయుడుగారు మాట్లాడుతూ 1939 లో ఈ పోటీలను యేర్పాటుచేయు నిశ్చయమైనదనీ, 1940 నుంచీ పోటీలు జరుగుతున్నవనీ తెలియజేశారు. రత్నం అనే ఆంధ్ర విద్యార్థి కాశీ విశ్వవిద్యాలయంలో చదువుతూ అకాలమరణాన్ని పొందాడు. ఆయన చదరంగంలో విశేష ప్రావీణ్యాన్ని సంపాదించాడు. ఆయన కుటుంబపు కోరికమీద పోటీలు జరుగుతున్నవి. యుద్ధసమయంలో నగరం ఖాళీ అయినప్పుడు రెండుమూడేళ్లు మాత్రం పోటీలు జరగలేదు.

పోటీలో 32 మంది పురుషులు, 8 మంది స్త్రీలు పాల్గొంటున్నారు. 8 పంలలు గల వి. ఇందిర, 9 పంలలు గల టి. మురళీమోహన్ నూరి దగ్గరనుంచి వయోవృద్ధులు వరకూ పోటీచేశారు. పురుషుల్లో 18½ మంది, స్త్రీలలో 7 గురు ఆంధ్రులు.

టి. వి. కృష్ణమాచారి ఆర్. సి. సుబ్రహ్మణ్య అయ్యర్ మొదలైన చదరంగ ప్రవీణులు నిర్వహణలో తోడ్పడ్డారు.

రామకృష్ణంరాజుగారు మాట్లాడుతూ ఆట గొప్పతనాన్ని వర్ణించారు. స్త్రీల ఆటలో మొదటి ఎత్తునుపేసి పోటీలను ప్రారంభించారు. స్త్రీల పోటీ లో ఫైనల్సు 9 వ తేదీన, పురుషుల పోటీలో ఫైనల్సు 12 వ తేదీన జరుగుతవి.

నిన్నటి ఆటలలో టి. శ్యామసుందర్ నూరి, ఎస్. నారాయణశర్మ, టి. జె. ఇ. రోజారియో, యం. ఎస్. మల్య, వి. సుందరలక్ష్మిగార్లు ప్రత్యర్థులను ఓడించారు. టి. ఎస్. కృష్ణన్, వి. సుధాకరన్, ఎ. కమలాదేవిగార్లు వాకోవర్ చేశారు.

నాయకత్రయ నివేదిక ఉత్తమం

గోపాలరెడ్డిగారి అభిప్రాయం

చెన్నపట్నం, అక్టోబరు 6: నాయకత్రయ నివేదిక ఉత్తమమైనదనీ, అది శిరోధార్యమనీ మొట్ట మొదట చెప్పినవారిలో తాము ఒకరమని మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి.

మైసూరులో ఆహార స్వయం సమృద్ధి

సంస్థానప్రభుత్వ త్రివర్షప్రణాళిక

బెంగుళూరు, అక్టోబరు 6: మైసూరు సంస్థానం 1951 నాటికి ఆహార ధాన్యాల విషయంలో స్వయంపోషకమగునట్లు చెయ్యటానికిగాను మైసూరు ప్రభుత్వం త్రివర్ష ప్రణాళిక నొకదానిని తయారు చేసింది. కేంద్రప్రభుత్వ ఉత్తరువుల ననుసరించి తయారుచెయ్యబడిన యీ ప్రణాళికకు దాదాపు 19 కోట్లరూపాయలు ఖర్చుఅవుతుందని అంచనా వెయ్యబడింది. మైసూరు ఆహారమంత్రి టి. మరియప్ప నిన్న పత్రికా విలేఖరులకు యీ ప్రణాళికలోని వివరాలు తెలియజేశారు. భారతప్రభుత్వంతో యీ ప్రణాళికను గురించి చర్చింపటానికిగాను అయన రేపు ఢిల్లీ వెళ్లుతున్నారు.

1951 నాటికి సంస్థాన జనాభా 82.5 లక్షలుంటుంది. అప్పుడు కావలసిన ఆహారపదార్థాలు 11.41 లక్షల టన్నులు. ప్రస్తుతం సంస్థానంలోనిఉత్పత్తి దాదాపు 9 లక్షల టన్నులు.

బెవిను సంతృప్తి

న్యూయార్కు, అక్టోబరు 7: భావి ప్రపంచ వ్యవహారాలను గురించి నిశ్చింతగా బెవిన్ నేడు స్వదేశానికి బయలుదేరివెళ్లారు.

తాను అమెరికా వచ్చినపని చాలా విజయవంతమయిందనీ, యుద్ధమూలంగా పైకివచ్చిన మనస్పర్థలు వాషింగ్టను చర్చలలో సరిగా అవగాహన చేసుకోబడినవనీ, మార్గాంతరంలేక స్టెర్లింగు మారకంగత కగ్గించవలసివచ్చిందని బెవిన్ అన్నారు.

ఆలిండియా రేడియోకు కొత్త డిప్యూటీ డైరెక్టరు జనరలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8: ఐనుక వింధ్య ప్రదేశ్ ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శిగా ఉండిన సి. బి. రావు నేడు ఆలిండియారేడియోకు కొత్త డిప్యూటీ డైరెక్టరు, జనరలుగా చార్జి పుచ్చుకొన్నారు.

మిగిలిఉన్న రాజ్యాంగ నిబంధనలపై అనధికారచర్చ

సర్దారుపటేలు భవనంలో కాంగ్రెసువాదుల సమావేశం

న్యూఢిల్లీ అక్టోబరు 8: తాత్కాలిక భారత ప్రధాని సర్దారు వల్లభాయి పటేలు నేటి ఉదయం తనగృహంలో రాజ్యాంగ పరిషత్తులోని ప్రముఖ కాంగ్రెసు పార్టీ సభ్యులను 18 మందిని సమావేశపరచి మిగిలిఉన్న రాజ్యాంగ ముసాయిదా నిబంధనలపై చర్చలు జరిపారు. ఐ. సి. ఎస్ ఉద్యోగుల కివ్వబడిన హామీలు పాటించడమూ, లేక నూతన రాజ్యాంగంలోని నిబంధనలను వారిపట్ల అమలు జరపడమూ అనే అంశం గురించిన్నీ, 1948 నవంబరుకు ముందు నియోగించబడిన ఐ.సి.ఎస్, అధికారుల, హైకోర్టు జడ్జీల

కమ్యూనిస్టు పీడా నిర్మూలనం పోలీసులకు ప్రజల సహకారం

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, అయ్యదేవర కాళేశ్వరరావు ప్రభృతుల ప్రసంగాలు

కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుముప్పును ఎదుర్కొనుటలో తోడ్పడినవారికి బహుమతులు

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 7 ఆంధ్ర ప్రజానీకం ఇంతముప్పెన్నడూ ఎరుగనటువంటి అసాధారణ సభ ఒకటి నేటిసాయంకాలంస్థానిక దుర్గాకళామందిరంలో జరిగింది. కాంగ్రెసు ప్రముఖులూ, రాష్ట్రపోలీసు ప్రధానాధికారి ఈ సభలో ఏకవేదికపై సమావేశమై ఆంధ్రజిల్లాలలో కమ్యూనిస్టు ముప్పును ఎదుర్కొనుటలోనూ, శాంతి భద్రతలు కాపాడుటలోనూ పరస్పర సహకారముతో ప్రవర్తించుచున్నందుకు ఒకరినొకరు ప్రశంసించుకొన్నారు. సభకు అధికారులూ, అనధికారులూ బందలాది హాజరైనారు. వారిలో ముఖ్యులు అయ్యదేవర కాళేశ్వరరావు, స్థానిక మునిసిపల్ చైర్మన్ టి. వి. ఎస్. చలపతిరావు, రాష్ట్రకాంగ్రెస్ సహాయ కార్యదర్శి దుగ్గిరాల బలరామకృష్ణయ్య, కృష్ణాజిల్లా కలెక్టరు పి. గ్రోంబీ, ఉత్తరప్రాంత డి. ఐ. జి. బి. ఆర్. రాజరత్నం, గుంటూరు డి. ఎస్. పి. బి. కల్యాణరావు, కృష్ణా డి. ఎస్. పి. పి. కె. పి. పింటో, పశ్చిమగోదావరి డి. ఎస్. పి. కారల్‌సన్, తూర్పు గోదావరి డి. ఎస్. పి. టి. శంకర నాయర్, నల్లగొండ డి. ఎస్. పి. టి. ధనరాజులునాయుడు, వరంగల్లు డి. ఎస్. పి. ఆర్. మాణిక్యంగార్లు. అజ్ఞాతవాసంలో వున్న కమ్యూనిస్టులను, అరెస్టు చేయడంలోనూ, కమ్యూనిస్టు ముద్రాలయమును, వారి ప్రచార పత్రాలను పట్టుకొనుటలోనూ తోడ్పడిన అధికారులకూ, అనధికారులకూ ఇన్‌స్పెక్టర్ జనరల్‌చే బహుమతులు పంచిపెట్టించే సందర్భంలో ఈసభ జరిగింది.

ఇన్‌స్పెక్టర్ జనరల్ జే దేవసహాయంగారు సభకురాగానే కృష్ణాజిల్లా సాయుధ రిజర్వు దళము గౌరవ వందనం చేసింది. వెల్లూరు పోలీసు బాండు వాద్యము చేసింది, ఎస్. కోటీశ్వరరావుగారిచే జాతీయ గీతాలాపనముతో సభ ప్రారంభమయింది. కిమ్మట ఐ. జి. కాళేశ్వరరావు గారిని మాట్లాడమని కోరారు.

కాళేశ్వరరావుగారు ఉపన్యసిస్తూ, శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసులూ ప్రజలూ చేసిన కృషిని ప్రశంసించడానికి రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి, ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులూ ఏకవేదికపై సమావేశం కావడంవల్ల ఆంధ్రులకు నేడు చిరస్మరణీయమైనరోజు అన్నారు. కృష్ణా జిల్లా, ఈ చుట్టుపట్ల జిల్లాలూ తమకు బలీయమైన స్థావరాలని భారతకమ్యూనిస్టులు చాటుకొన్నారనీ, అట్లాంటి ఈ జిల్లాలలో కమ్యూనిస్టు ముప్పును నిర్మూలించడంలో పోలీసులకు ప్రజలు హృదయపూర్వక సహాయం చేస్తున్నారనీ, మొన్న మొన్నటివరకూ పోలీసులంటే గడగడలాడిన ప్రజలు అభయం విడనాడి ఇట్లా చేయడం అభినందనీయమనీ అన్నారు. పోలీసులు తమ పూర్వపు పద్ధతులను విడనాడి తమ శక్తులనీ, ప్రజలకూ సేవచేయడంలో ప్రజలకు ఆంతర్యంలోకి తీసుకొంటూండడం కూడా అభినందనీయమన్నారు. తూర్పు ఆసియా దేశాలన్నీ అతీజకంతో అల్లకల్లోలంగా వుండగా భారతదేశానికి నెహ్రూ, పటేలులవంటి సమర్థులయిన రాజనీతిజ్ఞుల నాయకత్వం వుండడం అదృష్టమన్నారు.

తర్వాత, చైర్మన్ చలపతిరావుగారు మాట్లాడుతూ, ఈ జిల్లాలో కమ్యూనిస్టు ముప్పును ఎంత త్వరలో అణిచివేసినందుకు పోలీసులను అభినందించి, అజ్ఞాతంగా వున్న కమ్యూనిస్టులను అరెస్టుచేయడంలో ఇంకా తోడ్పడాలని గ్రామీణులకు విజ్ఞాపన చేశారు. అనధికారులు కొందరు ప్రాణాలకు కూడా తెగించి అజ్ఞాతంగా వుంటున్న కమ్యూనిస్టులను పట్టుకొనడంలో పోలీసులకు తోడ్పడినందుకు వారిని అభినందించారు.

దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు మాట్లాడుతూ కమ్యూనిస్టు ముప్పును ఇంత స్వల్పకాలంలో అదుపులోనికి తెచ్చినందుకు సంతోషంకలిగించారు. అరాచకం, అల్లకల్లోలం కలిగించుటమే కమ్యూనిస్టుల ఆశయమనీ, నెహ్రూ ప్రభుత్వమును పడద్రోయడమే వారి లక్ష్యమనీ, కృష్ణాజిల్లా, హైద్రాబాదులోని నల్లగొండ, వరంగల్లు జిల్లాలూ తమ హస్తగతమైనట్లు వాగి తమ రహస్యప్రచార పత్రాలలో వ్రాసుకొన్నారు. కమ్యూనిస్టుపార్టీ దౌర్జన్యాలు, గృహదహనాలు, హత్యలు, కొడవళ్లకు దిగడంతో ఇంతో అంతో వున్న ప్రజాబలమును కోల్పోయింది పోలీసులు ఇటీవల స్వాధీనపరుచుకొన్న కమ్యూనిస్టు రహస్యప్రచారపత్రాలనుబట్టి, ఆ పార్టీ నాయకులు తమ ఓటమిని అంగీకరించారు అంటుకనే తెగబడి కాంగ్రెసువారినీ, పోలీసు ఉద్యోగులనూ చంపివేయవలసిందని తమ పార్టీవారికి విజ్ఞప్తిచేశారు. కనుక కమ్యూనిస్టు ముఠాలను నిర్మూలించడానికి గ్రామీణులు సంఘటిత పడాలి, అని రామకృష్ణయ్యగారన్నారు. తుదకు గ్రామాలపై దాడుల సందర్భంలో పోలీసు ఉద్యోగులు ప్రజలపట్ల చూపుతున్న వైఖరికి వారిని అభినందించారు.

ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రసంగం

పిమ్మట ఇన్‌స్పెక్టర్ జనరల్ దేవసహాయంగారు ఇట్లా ప్రసంగించారు. కాళేశ్వరరావు, చలపతిరావు, బలరామకృష్ణయ్యగార్లవంటి ప్రముఖమిత్రులు ప్రసంగించిన తరువాత నేను చెప్పవలసిందేమీ లేదు. ఈ జిల్లాలో కమ్యూనిస్టు ముప్పును ఎదుర్కొనడంలో చాలా తోడ్పడిన ప్రత్యేక వ్యక్తులకూ, పోలీసు ఉద్యోగులకూ బహుమతులు పంచేందుకు నేను రావాలని డి. ఐ. జి సూచించినప్పుడు, మిమ్మల్నందరినీ కలుసుకొని, మాకాళ్ళ తరపున మీ అందరికీ కృతజ్ఞత తెలిపేందుకు అవకాశం వుంటుందనే ఉద్దేశంతో వెంటనే అంగీకరించాను.

స్వాతంత్ర్య పోరాటంలో ఈ జిల్లా ఏవిధంగా ప్రధాన స్థాన మాక్రమించిందో మీకు నేను చెప్పనక్కరలేదు. మనం స్వాతంత్ర్యంపొందినతర్వాత రెండు సంవత్సరాలలోనే ఈ జిల్లాలోనూ, ఇతర చోట్ల సంఘ విద్రోహశక్తులు అల్లరి ప్రారంభించడం దురదృష్టం. ఈ శక్తులు కమ్యూనిస్టులే. వారు అవలంబిస్తున్న అభ్యంతరనీయపద్ధతులను గురించి కూడా నేను చెప్పనక్కరలేదు. వాళ్ళు బందిపోటు దొంగతనాలు, హత్యలు, గృహదహనాలు చేస్తున్నారు. ఆసిడ్ బుల్బులు, బాంబులు, హాండ్ గ్రనేడ్లు విసురుతున్నారు. దౌర్జన్యాన్ని అవలంబించే, దైవాన్ని లెక్కించని, పార్టీకి ప్రజా సహకారం వుండదని వాళ్ళకు తెలుసు. మనం అందరంకూడా స్వభావతః శాంతికాముకులము. దైవభీతికలవారము. మనం దేశంలో ఎట్టి అల్లకల్లోలము, అరాచకం కోరడం లేదంటే నాతో మీరు ఏకీభవిస్తారనడంలో నాకెట్టి సందేహంలేదు. చైనా, బర్మాలలోఎంతో రక్తపాతం జరుగుతున్నదో మనం చూస్తూనే వున్నాం. అట్టి స్థితి ఇక్కడ తలెత్తకుండడం మీరు వాంఛించరని నాకు తెలుసు.

పాదశతాబ్దంపైచిలుకుపోరాడి కడిమి కొన్న స్వాతంత్ర్యాన్ని భంగపరచుకోవడానికి మీరుఇష్టపడలేరు. ఈ స్వాతంత్ర్యాన్ని స్థిరపరచుకోకుండా దౌర్జన్య అరాచక చర్యలద్వారా ఆటంకపరచడమే కమ్యూనిస్టుల లక్ష్యం. ఎన్నో ఏండ్లు పూజలు వ్రతాలుచేసి, కన్నబిడ్డను పరిమార్చే స్త్రీలకి ఎంత క్రౌర్యమో, యిది అంతి క్రౌర్యము. ఆంధ్రజిల్లాలలో కొన్నిటిలోనే కాక, మలబారులోనూ, తమిళనాడులోని కొన్ని జిల్లాలలోనూకూడా కమ్యూనిస్టులు ప్రజలను భయపెట్టి తమ పార్టీకి సహకారం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లు మీకు పత్రికల ద్వారా తెలిసే వుంటుంది.

ఈ ముప్పును ఎదుర్కొనడానికి ప్రభుత్వం కొన్ని నివారణ చర్యలు తీసుకొన్నది. పోలీసు బలగం బాగా వృద్ధిచేశారు. ఈజిల్లాలోనూ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోనూ, గుంటూరు జిల్లాలోనూ, తమిళనాడులో కొన్ని జిల్లాలలోనూ, మలబారులోనూ కొత్తపోలీసు స్టేషన్లు పెట్టారు. భూములేని వారికి భూములు పంచిపెడతామనీ, ఆర్థిక అసమానత్వమును తొలగిస్తామనీ వృథా వాగ్దానాలు నమ్మి కమ్యూనిస్టు సిద్ధాంతాలను ఆమోదించిన ప్రజలు, కమ్యూనిస్టుల అత్యాచారాలతో అమాయకులకు కలుగుతున్న బాధలుచూసి క్రమంగా భ్రాంతి వదలుతున్నారు. మలబారులో కొంతకాలంక్రితంకంటే ఇప్పుడు స్థితి కొంచెం మెరుగయినదని చెప్పగలను ప్రజలే స్వయంగా కమ్యూనిస్టులను పట్టుకొని పోలీసులకు అప్పగించేవరకూ వచ్చింది. కమ్యూనిస్టులు ఎక్కడా ఆశ్రయం దొరకక క్రమంగా లొంగిపోతున్నారు. ఇంతవరకూ అధికారులకు తోడ్పడానికి పనుకాదిన ఈ ప్రాంతపు ప్రజకూడా కమ్యూనిస్టులను ఇట్లా బాగొనడం దేశహితంకాదని ఇప్పుడు గ్రహించారు గ్రామీణులు ఈముప్పును ఎదుర్కొనటానికేకాక, అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ ప్రచారం చేయడానికి కూడా సంఘటిత పడుతున్నారన్నది సంతోషకారణంగా వుంది.

ఈ సంవత్సరం జూలై ప్రాంతంలో, వివిధ కేసులకు సంబంధించి పోలీసులకు పట్టుబడవలసిన కమ్యూనిస్టుల సంఖ్య 309, ఈ మూడు మాసాలలో 109 మందిని పట్టుకోగలిగాము. 96 మంది వారంటులవారే లొంగిపోయారు. 93 మంది కమ్యూనిస్టులు కనిపించి వారిపై చర్య తీసుకోవడంకూడా జరగింది. ఇంకా 197 మంది అరెస్టు కావలసి వున్నారు. 10 చోట్ల కమ్యూనిస్టు సారస్వతం స్వాధీనం చేసుకోగలిగాము. ఒక చోట వారి ముద్రణాలయమును కూడా పట్టుకొన్నాము. 4 సైక్లోస్టయిలు యంత్రాలుకూడా పట్టుకొన్నాము. ఈ 3 నెలల్లో కమ్యూనిస్టుల ఘాతుకాలు కూడా తక్కువే.

పోలీసుబలగం ఎంతవున్నా, యెన్ని పోలీసు స్టేషనులు స్థాపించినా, పోలీసులు మాత్రమే యీ సమస్యను పరిష్కరింపజాలరు ప్రజలనుంచి వలసినంత సహకారం లేకపోతే పోలీసులపని చాలా కష్టమవుతుంది. పోలీసులు ప్రజలకూ, ప్రభుత్వానికి సేవకులు. పోలీసులంటే ఇదివరకు మీకు వున్న ఉద్దేశాలూ, దురభిప్రాయమూ విడనాడవలసిందనీ, వారితో సహకరించవలసిందనీ మీకు నా విజ్ఞప్తి. యిది జరిగితే అతికాలంలోనే యీ ముప్పును పూర్తిగా అణచివేయగలమనుటలో సందేహంలేదు.

కమ్యూనిస్టు పార్టీని ప్రభుత్వం నిషేధించినది మీకు తెలిసిన విషయమే. బాగా ఆలోచించేవారిపంచేశారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్వహిస్తున్నవారు పారస్వత్వాలకోసం పోరాడే నాయకులే. అయితే ఏ రాజకీయ పక్షమైనప్పటికి విధ్వంసక చర్యలకూ, దౌర్జన్యాన్ని ప్రోత్సహించడాన్ని ఏ ప్రభుత్వము సహించదలేదు. ఈ అరాచకాన్ని అణచివేయడానికి మేము దృఢనిశ్చయులమై వున్నాము. మీ అందరి సహాయంతో వారి కార్యకలాపాలను పూర్తిగా అణచివేయగలమనే నా విశ్వాసం.

రాష్ట్రపోలీసు శాఖ ప్రధానాధికారిగా, పోలీసుల తరపున మీకు ఒక హామీ ఇవ్వగలను. చట్టబద్ధంగా, శాంతియుతంగా ప్రవర్తించేవారి కందరికీ తగు రక్షణ ఉండగలదని ఆ హామీ, మీకు తోడ్పడి, ఈ బహుమతులు పొందిన వారందరికీ మరొక పారితోషికమే నా విశ్వాసం.

బహుమతులు పొందిన వారి పేర్లు

తర్వాత ఐ. జి. ఈ దిగువ 53 మందికి బహుమతులు ఇచ్చారు, వి. రామకోటి, పి. రాజారావు, జి. కోటేశ్వరరావు, పి. సీతారామయ్య, కె. వెంకటరంగారావు హెడ్ కానిస్టేబుల్, 1724, ఎం. ఎల్. పాల్, ఎస్. చంచయ్య, సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఫరీద్, జి. నరసయ్య, ఎ. గంగయ్య, ఎం. చిన్నగంగులు, ఎ. యోహాన్, పి. వెంకటేశ్వరరావు, ఎ. నరసయ్య, ఎ. పిచ్చయ్య, ఎ. సుబ్బారావు, ఎ. మాధవరావు, ఎం. జగన్నాథరావు, ఎం. ఎస్. పి. సుబేదారు ఎస్. మీనన్, స్పె. డ్యూ. స. ఇ. డి. సుబ్బారావు, పోలీసు కానిస్టేబుళ్ళు, 1169, మహమ్మద్ హుస్సేన్, పో. కా. 946, హనుమంతరావు, ఎం. రామకృష్ణారెడ్డి, ఎస్. భానుమూర్తి, హె. కా. 43, కేదారేశ్వరుడు, గోపాల్‌సింగ్ క్రిష్ణసింగ్, ఇన్‌స్పెక్టర్ కె. ఎస్. రామారావు, ఎన్. నాగయ్య, కె. డేవిడ్, ఎస్. సుబ్బయ్య, జి. వెంకయ్య, పి. పుల్లయ్య, రంగయ్య, ఇ. లక్ష్మయ్య (మునగాల), ఎం. ఎస్. పి. జమేదారి గోవిందమీనన్, కె. గోపాలకృష్ణయ్య, ఇ. మహమ్మద్ అమీరుల్లాబేగ్, స్పె. బ్రాం. స. ఇ. ఉమామహేశ్వరరావు, స్పె. బ్రా. హె. కా. 846, రామ్మూర్తి, 846 డి. వెంకటేశ్వరరావు, 718 నారాయణరావు, ఇ. జి. శ్రీమంతు, పో. కా. 91. సుబ్బారావు, స్పె. బ్రా. స. ఇ. ఉమామహేశ్వరరావు, ఇ. ఎం. వెంకటరావు, అమీరుల్లా బేగ్, స. ఇ. నాగేశ్వరరావు, ప్రసాదరావు, హె. కా. 846 వెంకటేశ్వరరావు, జి. వెంకటప్పయ్య, స్పె. బ్రా. స. ఇ. కె. వెంకటేశ్వరరావు (తూ. గో. జిల్లా), ఇ. ఛన్నీలాల్ సర్కార్. వీరిలో అధికారులు అనధికారులు కలరు.

ఉత్తరప్రాంత జి. ఐ. జి. రాజరత్నంగారు వందన సమర్పణచేస్తూ, ప్రజలు పోలీసులకు చేస్తున్న సహాయము పరమసంతోషం కల్గిస్తుందని, పోలీసులు వున్నది శాంతిభద్రతలు కాపాడుతూ దేశానికి సేవచేయడానికే అన్నారు. బెల్లారు పోలీసు బాండువారు జాతీయగీతమును వాయించుటతో సభ ముగిసింది.

షోబుల్లాఖాన్ హత్యకేసు

న్యాయస్థానానికి డిఫెన్సు విజ్ఞాపన

సికంద్రాబాదు, అక్టోబరు 8: షోబుల్లాఖాన్ హత్యకేసులో కాశీంరజ్వీ మునీంఖాన్ మొహిస్సిన్ రజాలను విచారిస్తున్న ప్రత్యేక న్యాయవిచారణ సంఘంవారు 10 రోజుల విరామఅనంతరం నేటిఉదయం తిరిగి సమావేశమైనప్పుడు కాశీంజీరకీలు నవాబ్ అస్కార్ యార్ జంగ్ తాను తిరిగి పరీక్షచేయదలచుకొన్న 16 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను తాను చెప్పిన వరుసక్రమంలోనే హాజరుపరచవలెననీ, లేనిచో వారిని తిరిగి క్రాసుపరీక్ష చెయ్యడానికి నిరాకరించుదుమన్నానని చెప్పెను దానిపై సాక్షులవరుసక్రమము నేమైనా మార్చివారా యని విచారణ సంఘాధ్యక్షులు జె. ఎ. పింటోగారు ప్రాసిక్యూషన్ వారి నడిగిరి.

ప్రాసిక్యూషన్‌వారు మొదట హాజరుపెట్టిన వరుసక్రమంలో ఆ సాక్షులను తిరిగి హాజరుపెట్టవలెనని తాము అభిలషిస్తున్నామని అడ్వొకేట్ జనరల్ చెప్పెను. దానిమీద పింటోగారు యిట్లుచెప్పిరి.

ఈ సాక్షులు యింకా మీ సాక్షులకారు. వారు డిఫెన్సుసాక్షులు. అందుచే డిఫెన్సువారు కోరినవరుసక్రమంలోనే వారిని హాజరు పరచవలెను

అనంతరం జడ్జీలు ప్రాసిక్యూషన్‌వారు యీ సాక్షులను డిఫెన్సువారు కోరిన వరుసక్రమంలో హాజరుపర్చటానికి వీలు కలిగిస్తూ విశ్రాంతి తీసుకొనుటకు వెళ్లిరి.

లండనులో గర్భనిరోధ నౌషధాల వ్యాప్తి

లండను, అక్టోబరు 7 · కంతిలో డబ్బు పెట్టి గర్భనిరోధ నామధాలిచ్చేయంత్రాలు లండను వీధులలో విరివిగా వెలుస్తున్నవి. దీనివల్ల బ్రిటిషు యువతీ యువకుల నైతిక పతనం జరుగుతుందని అందోళన బయలుదేరింది. కొందరు మతపరులూ, యువక సమాజాలవారూ, తదితరులూ ఈ యంత్రాలపైఆక్షేపణలు ప్రకటిస్తున్నారు.

యంత్రాల ద్వారా గర్భనిరోధనామధాల విక్రయాన్ని నిలుపుచేస్తూ శాసనం చేయించమని లండను ప్రతినిధులు కొందరు హోం కార్యదర్శిని కోరారు.

ఈ యంత్రాలు దుకాణాల బయట స్థాపించి దుకాణదార్లకు పెద్ద యెత్తున కమీషను ఇస్తున్నారు. ఈ యంత్రాల ద్వారా అమ్ముడుపోయే మందులమీద విపరీతమైన లాభాలున్నవట.

పత్రికారచయితల సమ్మె

'సింధు అబ్జర్వర్' కార్యాలయంలో సంఘటన

కరాచీ, అక్టోబరు 8. నిన్న రాత్రి 'సింధు అబ్జర్వరు' పత్రికా కార్యాలయం యెదట పికెటింగ్ చేసినందుకు నిర్బంధించిన 12 మంది పత్రికా రచయితలను యీ వేళ ఉదయం విడుదల చేశారు.

'సింధు అబ్జర్వరు' కరాచీలోని ఆంగ్ల దినపత్రిక. ఈపత్రిక అధిపతులకు, దానిలోని ఉద్యోగస్థులకు తగాదా వచ్చింది. ఇందుచేత సింధు అబ్జర్వరు సంపాదకుడు అయిదుగురు ఈ పత్రికా రచయితలను పనిలోనించి తొలగించారు.

సింధు పత్రికా రచయితల సంఘంలో దీనిమీద ఒక సమావేశం జరిపి సంపాదకుని చర్య తీవ్రంగా నిరసించింది. ఆపైన ముందువారం సింధులోని అన్ని పత్రికలలోను, లాంఛనార్థం ఒక రోజు సమ్మె జరపాలనికూడా యీ సంఘం నిర్ణయించింది.

మదరాసు కార్పొరేషన్ పరిపాలన

రాబడి హెచ్చించాలని కమిషనర్లు సూచన

మదరాసు, అక్టోబరు 8 మదరాసు కార్పొరేషను 1948-49 వార్షిక నివేదిక యందు కమిషనరు సి. వరదరాజులుగారు "పురజనులకు ఎక్కువ సౌకర్యాలు చేకూర్చుటకు కార్పొరేషనుకి శ్రద్ధాసక్తులు లేకపోలేదు. కాని తనబాధ్యతలను పూర్తిగా నిర్వహించుటకు కావలసినంత రాబడి లేక చింతిస్తున్నద"ని తెలిపిరి. కార్పొరేషను రాబడి హెచ్చేమార్గం త్వరలో అనుపడునని, ఆర్థిక పుష్టివం ఏర్పడునని, అపుడునగరం యింతకన్న ఎక్కువఆరోగ్యవంతంగా నుండునని ఆశించుచున్నానని రి.

వార్షిక నివేదిక చక్కగ అచ్చువడిన 350 పుటలలోగల బృహద్గ్రంథం. అందునగర పటములు, వివిధశాఖలు చేసినపని తెలుపు చార్టులు, పెక్కు ఛాయాపటములు గలవు. కమిషనరు అందు తెలిపినట్లు రేటు పేయరులకు తమ కార్పొరేషను ఎట్టిపని చేయుచున్నదో తెలిపి వారికి సివిక వ్యవహారములందు ఎక్కువ శ్రద్ధ కలిగించుటకు యిది తోడ్పడగలదు. స్వాతంత్ర్యం వచ్చినాక రెండోఏడు నివేదికయిది. ఈ రెండేండ్లలో నగర సౌకర్యాభివృద్ధి విధానం ఎంతవరకు కొనసాగినదో యిందు తెలుపబడినది.

ఈ ఏడు జరిగిన ముఖ్య కార్యములలో పేర్కొనదగ్గవి 21.76 మైళ్ళపైతరగతి రోడ్లు వేయుట 17.67 మైళ్ళ మురుగు కాల్వలు వేయుట (యింత యెక్కువగ యిదివరకే యేడాదిలోను జరుగలేదు.) వెన్నెల దీపాలు ఎక్కువవేయుట, కొవగూడెములందు 6 ప్రాథమికశాలలు స్థాపించుట బాల్గుపాఠశాలలను స్వంతభవనాలకు మార్చుట 5 ప్రాథమిక మందిరాలు 8 వైద్యశాలలు తెరచుట, ఆళ్వారిపేరు ఆరోగ్యకేంద్రము ఇండియాలో నెక్కడ లేనటువంటిది స్థాపించుట. పినాయినగరులో 18 చిన్న తరగతియిండ్లుకట్టుట, కల్పాకు బాటసరుకు రెండుతూములు నిర్మాణం పూర్తి చేయుట, ఐనవరం, కోడంబాకములకు నీటి సప్లయి చేయుట, మున్నగునవి.

పన్నుల వసూళ్లు యీ యేడు నిరిటి కన్నరు 20 లక్షలు ఎక్కువయినవి. ఆస్తిపన్ను నిరుడు 85 54 ల ఉండగా యీ యేడు రూ 92 49ల లక్ష పెరిగెను వసూలు నిరుడు 79.89 ల యీయేడు 88.86 ల వసూలయినది. ఆస్తిపన్ను రావలసిన దానిలో వసూలయిన దాని వంతి 96 % వంతు గలదు. ఇంతబాగా వసూళ్లు యిదివరకెన్నడు జరగలేదు.

మొత్తం రాబడి 176 లక్షలు. నిరుడు 156 ల. మొత్తం ఖర్చు 182 45 ల. నిరుడు 160 84 లక్షలు.

కరువు భత్యాలు ఉద్యోగులకు సాలీనా రూ 32 ల. యిస్తున్నారు. వినోదాల పన్నులో నూటికి 10 వంతులు ప్రభుత్వం వారుతీసుకుంటున్నారు. రు 2½ తీసుకొని మిగిలినది యిమ్మని కోరగా ప్రభుత్వం అంగీకరించలేదు.

శిశుమరణ సంఖ్య జాడ్యాల వల్ల ప్రాణహాని తగ్గినది. కార్పొరేషను పాఠశాలలలో 35,212 విద్యార్థులలో 13785 మంది జబ్బులుగల వారని వైద్యపరీక్షవల్ల తేలగా వారి చికిత్స విషయమయి తగు శ్రద్ధ తీసుకొనబడెను. 2862 కార్పొరేషను విద్యార్థులకు టి. సి. జి. (క్షయ) టీకాలు వేయబడెను 8188 బిడ్డలకు బడులలో మధ్యాహ్నం భోజనం పెట్టిరి. 28266 మందికి పాలు యిచ్చిరి.

జనసంఖ్య హెచ్చుట

84 బాలుర పాఠశాలలలో 38 లోను, 54 బాలికా పాఠశాలలలో 14 లోను తెలుగు లో విద్య నేర్పబడుచున్నది తెలుగు నేర్చుకొన్న వారి సంఖ్య 3370 నుండి యీయేడు 3765 వరకు పెరిగింది.

నగరంలోకి అనేకమంది కూలీజనం గ్రామాలనుండి వచ్చి రోడ్ల ప్రక్కను ఖాళీ స్థలములందు నివాసమేర్పరచుకొని ఖంగాళీ చేస్తున్నారని, మురికి గూడెముల పరిశుభ్రతకయే ఖర్చులో కొంతభాగం ప్రభుత్వం వారినిఅడిగితిమని, కమిషనరుగారు తెలిపిరి.

1948 లో 50,222 బిడ్డలు పుట్టిరి. క్రీస్తు సంవత్సరం 9467 మాత్రమే ఇంతవృద్ధికి కారణం జనసంఖ్య బయట నుండి వచ్చినవారి సంఖ్య ఎక్కువగుటే. ఊరులో పనికివచ్చి ఖాళీస్థలములలో పేకం వేసుకు కూర్చున్నవారిని తరిమివేయుట అమానుషమనును, ఒకచోట గుడిసెలు లేపించేస్తే యింకోచోట త్వరలో ఉద్భవిస్తున్నవి. కనుక వారందరికి మంచి జాగా జూపి వసతులేర్పరచుటకు కార్పొరేషను రాబడి చాలదు. పేదల గృహవసతిపూచీ వారిచే పని చేయించుకొనను యజమానిపైని రామ్మప్రభుత్వం పైనిహడ, కార్పొరేషనుతో బాటు గలదు. కనుక ముప్పురు కలసి ఏదో విధముగా ఆలోచించాలి. అప్పటికి అవసరమయినవారు నగరానికి రాకుండా వారించే ఏర్పాటు చేయకున్నచో నగర ఆరోగ్యం చెడును." అని కమిషనరు సూచించెను.

ద్వితీయ రక్షణ శ్రేణి ప్రాంతీయ సైనికదళాలు

ప్రాంతీయ సైన్య ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రప్రధాని వివరణ

మదరాసు, అక్టోబరు 8: ప్రధాని గౌ॥ కుమారస్వామి రాజాగారు నేడు సాయంకాలం కార్పొరేషను స్టాడియంలో ప్రాంతీయ సైన్యం ప్రారంభోత్సవం జరుపుచు యిట్లు నుడివిరి:-

"ఈ వుత్సవం ప్రభుత్వంవారికేగాక స్వాతంత్ర్యం బడసిన ప్రతివ్యక్తికి అత్యంత ప్రధానమయినది; స్వతంత్ర భారతదేశం తరపున సగర్వంగా అందరు పాల్గొనదగ్గది, మనసైనికులు మనదేశానికి కష్టదశయందు చేసిన ఘనమగు సేవను కొనియాడుటకే గాక, జాతీయ సైన్యమును అన్నివిధముల బలపరచే విధానం అనులు జరుపుటకు యిచట సమావేశమయితిమి. దేశీయులు ఎక్కువగా సైన్యంలో చేరి దేశభక్తి వెల్లడించాలి.

ఆదేశం సురక్షితంగా శాంతంగా పాలింపబడవలెనన్న బయటి నుండి శత్రుదాడులను, లోన అరాచకాలు జరుగకుండా చూచే సైనిక శక్తి బాగా యుండాలి.

రెండేళ్ళక్రిందటి వరకు బ్రిటిషు పాలన క్రిందనున్నపుడు, భారత దేశ పరిపాలనయందు భారతీయులకు హక్కుగాని భంగం కాని లేనందున, దేశ రక్షణ బాధ్యత విధి గూడ వారికి లేకుండెను. అప్పటి సైన్యాన్ని వృద్ధి చేయాం అంటే బ్రిటిషు సామ్రాజ్యాధి కారమును పెంపొందించుటే యగునని, మనం సైన్యాన్ని బలపరచే కార్యమునందు తోడ్పడినిరాకరించితిమి.

ఇపుడు పరిస్థితులు మారినవి. మన దేశాన్ని యితరుల సహాయం లేకుండా మనం పరిపాలించు కొనవలెను. మన దేశ రక్షణకు స్వాతంత్ర్యం కాపాడు కొనుటకు బయటివారి సహాయం బడయవలసియున్నచో నీస్థలపాలుపడుదుము. అందు దుస్థితి పట్టినచో మన స్వాతంత్ర్యం అడుగంటినట్టే.

మనసైనికశక్తి మన అవసరానికి అనుగుణ్యంగా పెంచాలి. మనకు జనసంఖ్యకు గాని తెలివితేటలకుగాని లోటులేదు, మన దేశ సైనికులు మొన్నటి యుద్ధములో చూపిన శక్తి సామర్థ్యాలు ఏ యితర దేశాలవారికి తీసిపోవు. జాతికి గౌరవం తెచ్చే కీర్తిప్రతిభలు సంపాదించిరి.

స్వరక్షణకే సైన్యవృద్ధి

మహాప్రపంచయుద్ధం ముగిసి ఎంతో కాలం కాకపోయినా తిరిగి యుద్ధమేఘ లావరించుచున్నవి. ఆధునిక పరిస్థితులలో ఏ రెండుదేశాల్యాలు యుద్ధానికి దిగినా అది ప్రపంచయుద్ధం కాగలదు. ముండుగ బలహీనపుదేశాలు దెబ్బతింటాయి ఇతరదేశాలక్రమించే ఆదుర్దా మనకు లేకున్న, ఆత్మరక్షణ కొరకేనా మనకు ఘట్టిసైన్యం ఉండాలి.

ప్రాంతీయ పటాలములు

కాని ఏదేశంకూడ దేశరక్షణకా విశేష సైన్యాన్ని స్థిరంగా నుంచుకొనుట కష్టం. అందుకు ఖర్చు అరికిమితంగ అగుటేగాక, ఈ అంగబలం అనేకాలు సైన్యానికి తెలియగింపి యితర ఉత్పత్తి కార్యాలకు ముప్పులు లేకుండా చేసుకొనుట అవ్యక్తంగా ప్రతివారు స్థిరంగా సైనికవృత్తి నమ్మకపరిం పలెరు, కాని శక్తివంతులంతా యితర వృత్తులవలంబించుచు సైన్యంలో చేరుటకు యిష్టపడవచ్చును ప్రాంతీయ పటాలములందు అట్టివారు శిక్షణ యొసంగపడును, అత్యంతపరమయినలో దేశరక్షణకు తోడ్పడగల శిక్షణపొందిన అంగబలం ప్రతి దేశానికి ఉండాలి కనుక ఇండియా అటువంటి సైన్యం దేశరక్షణ శక్తి పెంచుటకై తయారుచేయనిశ్చయించెను.

ప్రాంతీయ పటాలాలు రెండవ రక్షణ శ్రేణిగానుండగలవు. భారతీయ స్థిరసైన్యములు యుద్ధసమయమున సరిహద్దులు దాటిపోయి పనిచేయవలసియుండును. అపుడు దేశరక్షణకై కోస్తా రక్షణ, విమానసైన్యం సహకార్యములు యితరపనులందు ప్రాంతీయ పటాలములు తోడ్పడగలవు దేశంలో అల్లరులను అణచుటకు గూడ తోడ్పడగలవు, ఒక యింటిపై బయటవాడు దాడి వచ్చిన భార్యాబిడ్డలను రక్షించుకొనుటకు ప్రాణాలకు తెగించి నంటనే, గృహయజమాని ముందుకురికినట్లే ప్రతివారును తమ దేశరక్షణకు ఉరకాలి. అందుకు తగిన సైనికశిక్షణ ప్రాంతీయ పటాలములందు బడయగలరు. ఇందు అన్నివృత్తులవారికి అవకాశముండును. అదు చేర్పుకొనబడుదురు.

ఈ రాష్ట్ర ప్రజలు యీ ప్రాంతీయ సైన్యంలో బహుళ సంఖ్యాకులు చేరుగురనుటకు నాకు సందేహంలేదు. మనకాలు ప్రజలకు దేశాభిమానం కొరతలేదు. మేధస్సు యుక్తి యెక్కువ ప్రధానంగాగల ఆధునిక యుద్ధ విధానమునందు మన మదరాసు సైనికులు కీర్తినందుగ అన్యసామాన్యముగ పనిచేయుచున్నారు. గతి ప్రపంచయుద్ధమునందు, కాశ్మీరు యుద్ధమునందు మదరాసు సైనికదళములు శక్తి యుక్తి క్రమదమాదులు, మన మందరం గర్వింపదగినవిగా నున్నవి.

కనుక రాష్ట్రవాసులు ప్రాంతీయ సైన్యంలో అధిక సంఖ్యాకులుగ చేరి యితర విషయాలందు వలెనే యీ విషయమునందుగూడ, యితర రాష్ట్రములకన్న ముందంజవేయవలెనని కోరుచున్నాను.

మైసూరు భవిష్యత్తును సంస్థాన ప్రజలే నిర్ణయించుకోవాలి

కర్ణాటక రాయబారవర్గానికి పటేల్ హితవు

న్యూఢిల్లీ, అక్టోబరు 8· నేటి ఉదయం కర్ణాటక యువక ప్రతినిధి వర్గం వారు తాత్కాల

వారఫలాలు

అక్టోబరు 9 వ తేదీ మొదలు అక్టోబరు 15 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి బుధుడు (కన్య) కుజుడు (కటకం) గురువు (మకరం) శుక్రుడు (వృశ్చికం) శని (సింహం) రాహువు (మీనం) చంద్రుడు (మేష, వృషభ, మిథున, కటకాల్లో)

9. శనిచంద్ర (కోణం) 10 రవికేతు (యుతి) 11. శుక్రచంద్ర (సమసప్తకం) బుధ చంద్ర (కోణం), 12 శని చంద్ర (కేంద్రం) 13. బుధ ఋజూర్వక్రతనం 15 గురుచంద్ర (సమసప్తకం)

ధరలు

వస్త్రాలు (జారిల్లా) నూలూ వస్త్రాలూ శుక్ర మంగళ - బేధ ఈవారంలో వ్రధ మంలో జేటినిచ్చి క్రమీణా మందీ కలిగి స్తుంది.

పండ్లు-బంగారాలు

ఏతుణంలో సైనా మార్కెట్టు త్వరగా పడు మూదనలున్నవి.

వాటాలు

అగ్గిపుల్లసంతా కొనడం లాభకరం

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్టుధాన్యములూ, పసుపు కొంత తగ్గును.

లగ్నఫలాలు

మేషం (అశ్విని భరణి కృత్తిక 1పాదం)

ఈ వారంలో 10 సాయంత్రంవరకు ప్రయాణం, ఆస్తులను కలవడం, శుభప్రస్తావనలు విజయప్రదం కాగలవు. విందునినోదాలలో ఎక్కువ కాలం గడుస్తుంది. 11, 12 ల్లో కుటుంబ వ్యవహారాలయందు నిర్లక్ష్యం మాపుతారు. సమయంలో డబ్బు చేతికిరాదు. ఆరోగ్యంకూడ తిన్నగాయుండదు. 13, 14, 15 ల్లో పరిష్కారాలూ వ్రాతలూ లాభకరం. జాటా వ్యాపారాల్లో లాభం కలుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1,2 పాదాలు)

ఈ వారంలో 9, 10 ల్లో మీరు ప్రారంభించినపని ఏదీ అనుకూలంగా ముగియదు. ఇరుగుపొరుగు మీ మనస్సును చెడగొట్టడం వల్ల లక్ష్యం చెడిరి అవకాశాలు పాడుచేసికొందురు. కాం 11, 12 ల్లో మీరు తలపెట్టి సెరవేర్చలేనిదేమీ యుండదు. వారాంతంలో ఆరోగ్యభంగం వృధా వ్యయం కలుగుతుంది. 11 ప్రయాణానికి 15 సాయంత్రం పరిష్కారాలకూ మేలు 12 శుభవార్త.

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో పరిస్థితులు 10 సాయంత్రం 4 గంటలవరకూ ఇంచుమించు గత వారాంతంలో లాగేయుంటవి. 11, 12 ల్లో మిత్రులు ఆశాభంగం కలిగించుతారు. ప్రయాణపు మితియుండదు. 13, 14 ల్లో ప్రయాణం లాభకరం. దగ్గిర బంధువుల వల్ల సంతోషకరమైనవార్త వింటారు. వారాంతంలో వ్యయాధిక్యత ఎక్కువ. కాని ఆస్తుల సంతోషంకొరకు అవడం వల్ల మీరు లక్ష్యం చేయరు. 14 శుభవార్త.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈవారంలో 9-10 ల్లో 15 మధ్యాహ్నంనుంచీ ప్రయాణం లాభకరంగా ముగుస్తుంది. సంఘకార్యాల్లో విజయం పొందకలుగుతారు. కాని కుటుంబ ఆర్థిక పరిస్థితులు మిమ్ము చాలా పనుకకు లాగుతవి. 11-12 ల్లో పరిష్కారాలూ వ్రాతలూ లాభకరం కాగలవు. 13-14 ల్లో నూతనంగా వ్యాపారవృత్తులలోనూ ప్రవేశించవద్దు. 11 శుభవార్త.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో ప్రథమంలో సంఘ వ్యవహారంవల్ల ముఖ్య కార్యక్రమం కొంత వెనుకపడుతుంది. 9,10 ల్లో ఆరోగ్యంసరిగా యుండదు. 11,12 ల్లో ఆస్తులను కలుస్తారు. శ్రేయోభిలాషుల సద్దనండి ప్రోత్సాహకరమైన వార్తలు అందుతవి. 13, 14, 15 ల్లో పరిష్కారాలూ వ్రాతలూ లాభకరం. కుటుంబ పరిస్థితులు కొంత వెనకటంలాగిసాయత్న కార్యాలు అనుకూలంగా సాధించగలుగుతారు.

కన్య (ఉత్తర 2 3 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో 9, 10 ల్లో విశ్రాంతి పొందడం అవసరం. ప్రారంభించినపని జయప్రదంగా ముగియదు. 11 12 ల్లో కొరగాని శ్రమచేస్తారు ఆరోగ్యభంగం కలుగుతుంది. వారాంతంలో ప్రయాణం ఆస్తులను కలవడం నూతన ప్రస్తావనలూ లాభకరం ప్రయాణావశ్యకత ఎక్కువగా యుంటుంది. వ్యయప్రయాసలు ఎక్కువ 14 శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 9-10 ల్లో ప్రయాణం, ఆస్తులను కలవడం శుభప్రస్తావనలూ ముగిం చుం 11 నుంచి కార్యక్రమం సరిగానడవదు. ఆరోగ్యభంగంవల్ల ఇరుగుపొరుగు మీలక్ష్యాన్ని చెడగొట్టడంవల్లా ప్రయాణభంగంకలుగుతుంది. 12 ఎటుపోతోయనా అపశకునం కలుగుతుంది వాటావ్యాపారాల్లో జాగ్రత్త అవసరం. 10 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో పరిస్థితులు ఇంచుమించు గతవారం లాగేయుంటవి 9-10 పరిష్కారాలకూ, ఆస్తులనూ, అధికారులనూ కలవటానికీ మేలు 11-12 ల్లో ప్రయాణం నూతన యత్నం జయప్రదంగా ముగుస్తవి. వారాంతంలో ఆరోగ్యంతిన్నగా యుండదు. కుజ శుక్ర బేధ భార్యకు ఆరోగ్యం తిన్నగాయుండదు. ఇరుగుపొరుగు అకస్మాణలకు సరికాగలరు.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో ప్రథమంలో కొంతప్రతికూలపడినా వారాంతానికి వృత్తి ఉద్యమాలను మీరనుకొన్నవిధంగా ముగించగలుగుతారు. ఉ. పాడవారికి కొంత ఆరోగ్యభంగం కలుగుతుంది. 9, 10 ల్లో సంఘవ్యవహారాలు ఎటూ కదలనివ్వవు. 11, 12 ల్లో పరిష్కారాలు లాభకరం వారాంతంలో ఆస్తులతో ఉత్సాహం కలిగి వృత్తి ఉద్యమాలు జరుపకలుగుతారు

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈవారంలో 12 సాయంత్రంవరకూ ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించవద్దు. ఆరోగ్యంకూడ తగ్గుతుంది. ఉద్యోగ నౌకరీల్లో క్రిందివారితో తగువుకలుగుతుంది. 13, 14, 15 ల్లో పరిష్కారాలూ, వ్రాతలూ, ప్రయాణం లాభకరం. గురుశనులకు జపారాధనలు చేయడం ఉత్తమం లేదా ఉద్యోగనౌకరీల్లో వ్యయ ప్రయాసలు క్రమీణా హెచ్చేసూచనలున్నవి.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో దైవంమీద భారం వైచి ఏవ్యవహారాల్లోనూ జోక్యం లేకుండా యుండడం ఉత్తమం. సంఘంలో క్రమీణా మీ అంతస్తు తగ్గే సూచనలున్నవి. ముఖ్యంగా 49 సంవత్సరాలపై వారు గమనించండి. ధనవ్యయం, మానభంగం, ఆప్తవియోగం, ఆర్థిక చిక్కులూ క్రమీణా కలుగవచ్చు. గురు సేవా, దైవధ్యానం క్రమీణా వృద్ధిపరుచుకోండి.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలో 9, 10 ల్లో చేసిన వ్యవహారాలు మనస్సునకు విశ్రాంతిని వ్వవు. ఒకటికి మరొకటికిచేరి చిక్కులను పేర్చకలవు 11, 12 ల్లో పరిష్కారాలకు అనుకూలం. నూతన వస్త్రాలూ అలంకరణాలు కొనవానికికూడా యుంటుంది. వారాంతంలో క్రమతోకూడిన ప్రయాణం కలుగుతుంది. 12 శుభవార్త.

గాంధిజయంతి ఉత్సవాలు

మార్కాపురం

గాంధిజయంతి రోజున యిక్కడ గాంధి శిలా విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. సెప్టెంబరు 19 నుండి జరుగుతున్న చరఖా జయంత్యుత్సవముల సందర్భమున ఖాదీ ప్రదర్శనము, నూలు వడకు పోటీలు జరిగినవి. జయంతిరోజు సాయంకాలం, ఉద్యానవనావరణంలో పురపాలక సంఘాధ్యక్షులు పాలుట్లవిశ్వనాథరావుగారి చేబహూకరింపబడిన గాంధి శిలావిగ్రహమును అ. భా. చరఖా సంఘ కార్యదర్శి కోదండరామారావు గారి భార్య ఉపనిమ్దేవిగారు ఆవిష్కరించారు. ఆసందర్భమునకోదండరామారావు గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. పాలుట్ల విశ్వనాథరావు, యక్కలి రామయ్య, అన్నంరాజు వెంకట నరసింహం పంతులు గార్లు ప్రసంగించారు.

మార్కాపురం తాలూకా యువజన కాంగ్రెస్, కిసాన్, విద్యార్థి కాంగ్రెస్ యాజమాన్యాన గాంధి జయంతి జరుపబడింది. హరిజనవాడలో అన్నంరాజు సోమసుందరం గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. గాంధి జీవితమును గురించి బద్వేటి శ్రీరాములు, రఘురామ గుప్త, మొదలగు ప్రముఖులు ప్రసంగించారు.

చీమలమర్రి వీరరాఘవయ్యగారి అధ్యక్షతను గాంధి సేవా సదనం వద్ద వేరొక బహిరంగసభ జరిగింది.

కలకత్తా ఆంధ్ర హరిజనులు

కలకత్తా ఆంధ్ర హరిజనులు గాంధి జయంతి వైభవంగా జరిపారు. ఆ సందర్భమున జరిగిన బహిరంగసభలో జగన్నాథ పండే, విజాయ్ సింగ్ నాహార్, సోహిల్ దాస్, సువ్వాడ వెంకటస్వామి, ధనరాజ్ నాగభూషణం, జిన్న ముసుందం గార్లు గాంధీ ఆదర్శాలు, జీవితము గురించి ప్రసంగించారు.

నోబుల్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 'దిల్ కీ దునియా' లో నాయిక ముంతాజ్ సుల్తానా సంగీత ప్రధానమైన ఈ ఫిలిం ప్రస్తుతం వెల్లింగ్టన్‌లో ప్రదర్శిత మవుతున్నది.

నగరంలో సినిమాలు

సన్ సినిమా సెంట్రల్	'ద్రోహి'
సాగర్	'మీర్జాసాహెబ్'
వెల్లింగ్టన్	'దిల్‌కి దునియా'
గెయిటీ	'అమ్రపాలీ'
చిత్ర ప్రభాత్ మహారాణి పద్మావతి	'మంగియార్కరసి'
లక్ష్మి గ్రాండ్	'మాయాకుదిరై'
పారగన్	'లైలామజ్నూ'
బ్రాడ్వే	'శరకవి'
పాలెస్టు	'మేలా'
Casino,	'City Across the River'
Minerva:	'Tarzan and the Huntress'
New Elphinstone	'PanHandle'
New Globe	'Bride of Vengeance'
Roxy:	'The Wife of Monte cristo'

నాగయ్యగారికి సన్మానాలు

బరంపురం. శ్రీ వేమూరి నాగయ్యగారు సెప్టెంబరు 29 న ఇక్కడికి వచ్చారు స్థానిక వణిక్ ప్రముఖుల తోడ్పాటుతో వీరు త్వరలో, కృష్ణదేవరాయల చరిత్రలో ఒక ప్రధాన ఘట్టమును ఫిలిం తీస్తారని తెలిసింది.

నాగయ్య గారు ఇక్కడికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఆంధ్ర విజ్ఞాన మిత్ర మండలి గంజాం జిల్లా పుట్టి ఆంధ్ర మహా మండలి, ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజం, పైనార్ట్సు అకాడమీ, రాష్ట్రేతరాంధ్ర మహాసభ ఆంధ్ర పత్రికారచయితల సంఘం, ఆంధ్ర హరిజన సేవాసంఘం. కామాక్షీ ఓపర్స్, ఆంధ్ర మహిళా సభవారలు నాగయ్యగారికి సన్మానములు చేశారు ఎం. వి. రమణరావు పండిత రామలింగం. మోచర్ల సీతారామయ్య, సి. వామనమూర్తి, గెడ్డం రాజేశ్వరరావు, చిదంబరశాస్త్రి, మహేశ్వర్ గార్లు సన్మానసభలు నిర్వహణల్లో పాల్గొన్నారు. నాగయ్యగారికి ఊరేగింపు సన్మానపత్రాల సమర్పణా, రజతపాత్రల బహూకరణ జరిగినవి.

ఆయా సభలలో మాట్లాడుతూ ప్రజా సేవ సంఘోద్ధరణ ఇవే తమ ఆశయమనీ ఇందుకొరకు తమ కళద్వారా కృషి చేయుచున్నారగి నాగయ్యగారు నుడివారు. ఒక సందర్భంలో సినిమారంగం గురించి మాట్లాడుతూ సినిమా నటీనటులకు శీలం లేదనడం పొరపాటన్నారు. తామీ రంగంలో ప్రవేశించి 15 సంవత్సరాలైనదనీ, తమ అనుభవంలో ప్రఖ్యాత నటీనటులు ఎవ్వరూ దుర్నడత నడచినట్లు తాము ఎరుగరనీ కూడా నాగయ్యగా రన్నారు.

కుమ్మరి మొల్ల

రామాయణం రచించి ప్రసిద్ధిపొందిన కుమ్మరి మొల్ల జీవిత చరిత్రను ఎం. ఆర్. ఎ. ప్రొడక్షన్స్‌వారు ఫిలిం తీయడానికి సన్నాహం చేస్తున్నారు. ఇంటూరి వెంకటేశ్వరరావు వేమూరినాగయ్యగార్లు కలిసి కథ తయారుచేశారనీ, నాగయ్యగారు దీనిని సినిమాకు అనుగుణంగా మార్చుతారనీ అపైన సంభాషణలూ పాటలూ సముద్రాల రాఘవాచార్యులవారి చేత వ్రాయిస్తారనీ తెలిసింది. మొల్ల పాత్రను కృష్ణవేణి ఆమె తండ్రి భూమికను నాగయ్యగారు నిర్వహిస్తారు. డైరెక్షను మ్యూజిక్ డైరెక్షను నాగయ్యగారే నిర్వహిస్తారు.

తెలుగు సినిమారంగంలో కొత్త హాస్యనటుడు

జంధ్యాల గౌరీనాథశాస్త్రిగారు తమ కొత్తచిత్రం 'ఆకాశరాజు'లో తెలుగు ఫిలిం ప్రేక్షకులకు ఒక కొత్త హాస్య నటుని పరిచయం చేయబోతున్నారు. ఆయన మరెవరోకాదు. ఏక పాత్రాభినయం చేయడంలో ప్రసిద్ధిపొందిన ప్రొఫెసర్ ఆర్. కె. రావుగారు. ఇట్లాంటి కొత్తనటులతో, విశ్వనాథ సత్యనారాయణగా రంతటి సాహిత్య పరుని రచనా నైపుణ్యంతో ఈ ఫిలిం, తెలుగు ఫిల్ములలో కొత్త దనంతోసంకరవు వాచిపోయిన ప్రేక్షకులకు ఈ ఫిలిం కొంత తృప్తి కలిగించగల్గదని పిస్తోంది.

'కీలుగుర్రం' ప్రదర్శన శతదినోత్సవం

చీరాల స్థానిక శ్రీ గోపాలకృష్ణా టాకీస్‌వారు 2-వ తేదీన శోభనాచలవారి 'కీలుగుర్రం' చిత్రప్రదర్శన శత దినోత్సవం జరిపారు. పురప్రముఖులను పలువురు నాహ్వానించి అల్పాహారవిందు చేశారు. పిమ్మట స్థానిక మునిసిపల్ కమీషనరు వి. చంద్రారెడ్డిగారి అధ్యక్షతను సభ జరిగెను. హాలు యజమాని చావుబూరి వెంకటేశ్వరరావుగారు స్వాగతమిచ్చాక, రావుల దేవేంద్రనాథం, ఊటుకూరి ఉపేంద్రగుప్త, ఆర్. నారాయణ అయ్యరు, చిం. వెంకటేశ్వర్లుగార్లు ఉపన్యసించారు. హాలు వారికి డిస్ట్రిబ్యూటర్లు ఒక రజత పాత్రను బహూకరించారు.

ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ స్థాపన

గుంటూరు విజయదశమినాడు ఇక్కడ ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ తిరిగి స్థాపితమైంది దీనికి అంబడిపూడి బాలసుబ్రహ్మణ్యంగారిని అధ్యక్షుడుగ, సర్వాధికారిగా ఎన్నుకొన్నారు. పోలంరాజు శేషగిరిరావుగారిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

చలనచిత్రాలకు సంబంధించిన సాహిత్యాన్ని సామాన్యప్రజానీకానికి అందచేయటానికి ప్రయత్నం సాగించాలని— అసభ్యచిత్రాలను నిషేధించమని సెన్సారు బోర్డుకాక నివేదిక అందచేయాలని సినిమా పరిశ్రమకు సర్వతోముఖంగా సేవచేయాలని తీర్మానించారు.

నాటక సలహాసంఘం సిఫార్సుల ఖండన

కాకినాడ స్థానిక అమెచూర్ నాటక సంఘాలయిన స్వరాజ్య లిటిల్ థియేటరు, మహోదయ నాట్యమండలి, బాపు జీమండలి వారలు విజయదశమినాడు సమావేశమై ఒక అమెచూర్ సంఘం ఏర్పాటు చేసుకొన్నారు. దీనికి వాడ్రేవు శ్రీ జోగి పంతులు గారు అధ్యక్షుడుగ, దేవగుప్తాపు వెంకట నరసింహ శర్మగారు కార్యదర్శిగ ఎన్నిక అయిరి.

అమెచూర్ల నాటకాలకు వినోదపు పన్ను తగ్గించాలని, ఆంధ్ర దేశానికి కేంద్రమయిన ఏదో ఒక పట్టణంలో చక్కని ప్రయోగ నాటక శాలనునిర్మించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూనూ, నటకులకు సర్టిఫికేట్ ఇవ్వాలనీ నాటకాల స్క్రిప్టులను సెన్సారు చేయాలనీ నాటక సలహా సంఘం చేసిన సిఫార్సులను ఖండిస్తూనూ తీర్మానాలూ చేశారు. తాను సంఘాన్ని విజయవాడలోని తెలుగు లిటిల్ థియేటరుకు అనుబంధించడానికి కూడా నిశ్చయించారు.

రేడియో ప్రోగ్రాములు

అక్టోబరు 10 వ తేది సోమవారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 వి. సుబ్బలక్ష్మి పాట. 8-15 ఉదయం సంగీతంరికార్డులు. 8-30 మదరాసు (బి) వలె. 1-40 సినిమారికార్డులు. 2-45 మద్రాసు (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతరికార్డులు. సా॥ 5-30 కమలారాణి సుందరం పాట. 6-20 ఎస్. చొక్కమ్మ వీణ. 7-30 సినిమాసంగీతం రికార్డులు. 7-45 జంత్రవాద్యకచేరి. 8-0 మద్రాసు (బి) వలె. 8-30 నాగర్ కోయిల్ ఎస్. హరిహరన్ పాట. 9-15 మద్రాసు (బి) వలె. 10-0 సినిమాపాటలు రికార్డులు.

మద్రాసు (బి)

ఉ॥ 7-15 మధుర మణిఅయ్యర్ రికార్డులు. 7-45 మద్రాసు (ఎ) వలె. 8-30 ఎస్. నాగసుబ్రహ్మణ్యం పాట. మ॥ 12-30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు కథకసాహిత్యము, ప్రసిద్ధకథకములు, ప్రసంగం, బృందగానం. 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థులకు 2-45 కదంబం రికార్డులు. 4-0 ప్రాథమిక పాఠశాలా, విద్యార్థులకు రసాయనశాస్త్రము, శిలలుప్రసంగం, గదమ్మకథ, గ్రుడ్లుపొదుగుట, వ్యాయామపాఠం. 4-30 మద్రాసు (ఎ) వలె. సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె. 6-20 సాయంత్రం సంగీతంరికార్డులు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజి రూపకం. సినిమా సంగీతం రికార్డులు. విశేషాలు ప్రకటనలు ధరలు. వాతావరణవివరాలు. వ్యవసాయగోష్ఠి. 8-0 సావిత్రి, శ్రీనివాసన్ పాట్ల 8-30 మద్రాసు (ఎ) వలె. 9-15 నష్టపరిహారం. చరిత్రాత్మక రూపకం. రచన: జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి. 9-30 అలీరజా సారంగి. 10-0 మద్రాసు (ఎ) వలె.

విజయవాడ

ఉ. 7-15 ఎం. రాజగోపాలశర్మ రికార్డులు. 7-30 చేబ్రోలు జోగేశ్వరశాస్త్రి వీణ 8-15 బసవరాజు అప్పారావు గేయాలు. పి. ఎస్. పంతీవరావు. 8-30 యామర్తి కవి జనీదేవి. పాట మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 తారాపథం రికార్డులు. 1-40 వాగ్గేయ సంగీతం రికార్డులు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సా॥ 5-30 చేబ్రోలు జోగేశ్వరశాస్త్రి, వీణ 6-20 బసవరాజు అప్పారావు గేయాలు. పి. ఎస్. పంతీవరావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం. (మద్రాసు నుండి,) 7-30 చిత్రవాణి రికార్డులు 7-45 అభ్యుదయ నిరోధకముల స్వేచ్ఛగా పరిణమించని స్వాతంత్ర్యము. ప్రసంగం. 8 పరిదే సుబ్బారావు. ఫీజేలు. 8-30 యామర్తికవి జనీదేవి. పాట. 9-30 పరిదే సుబ్బారావు ఫీజేలు.

హైద్రాబాదు

ఉ॥ 7-30 విమలాబాయ్ తుమ్రీఘజల్. 7-45 అబ్దుల్ మజూర్, గీత్. 8-20 ఎన్. సి. రామానుజాచారి కర్నాటక సంగీతం. 9-15 శ్రీధర్ పర్సేకార్ ఫీజేలు మ॥12-30 సిక్కియాన్. రికార్డులు 1 చిత్రవాణి రికార్డులు. 1-40 వాద్యగోష్ఠి రికార్డులు సా॥ 5 విమలాబాయ్, దాద్రా ఘజల్. 5-15 శ్రీధర్ పర్సేకార్, ఫీజేలు 5-30 అబ్దుల్ మజూర్ గీత, 5-40 విమలాబాయ్ తుమ్రీ. 6-30 పిల్లల కార్యక్రమం తెలుగున. ప్రపంచంలోని వింతలు (3) ఈజిప్టులోని స్థూపాలూ ప్రసంగం. డి. రామానుజరావు, బృందగానం. మనకవులు. పాటకథ రచన, కె. వి. ఎస్. శాస్త్రి, పిల్లలపాటలు పద్యాలు. కథలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం. తెలుగున హరికథా కాలక్షేపం. పొదుకాపట్టాభిషేకం. విశేషాలు. 7-55 అబ్దుల్ మజూర్, గీత్ 8-30 క్రోతల పరిచయం. 8-40 ఎన్. సి. రామానుజాచారి కర్నాటక సంగీతం 9-15 విమలాబాయ్ దాద్రా. 9-25 శ్రీధర్ పర్సేకార్ 9-55 క్రోతలు కోరిన హిందుస్థానీ రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 8 :

బంగారు - పండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డు బొమ్మ సేల్యూటాస్తుతో పవారు. 76-0-0 పెట్లా బంగారు తులం .113-0-0 నూపబంగారు 109-0-0 నీమపండి తులం 100-8 (రెడి) 169-0-0 పండి తులం 1 8 1-12-0

వేరుసెనగ: (581 పౌ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెడీన్ (సేల్యూటాస్తుతో పవా) బజారుకొత్తది రు. 175, (కాండిష్ వేరుసెనగనూనె ఎక్సుపెల్లర్ (ఏవరెజ్) టిలో (3టు 5%) 380-0-0

కొబ్బరినూనె (87 పౌండ్లు గల డబ్బా) ఒకటికి క్విలన్ రు. 33-0-0 బ్రిమార్ రు. 33-12 9

కినిమా సెంట్రల్
8-10-49 శనివారమునుండి
స్వతంత్రవారి
ద్రోహి (తెలుగు)
ప్రసాద్, లక్ష్మీరాజ్యం నటించిన చిత్రం
శుక్ర, శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు. మ॥ 2-30, సా॥ 6-0, రా॥ 9-30 గంటలకు.
ఇతర రోజుల్లో 2 ఆటలు:
సా॥ 6-0, రా॥ 9-30 గంటలకు.

పాటసుగంధిలేపనం
సర్వమేహములు, మేహపొడలు, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, కుష్ఠు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది 2 దమ్మీలువాలును. 28తులము డబ్బీ రు. 2-0-0 పోస్టేజి ప్రత్యేకం.
శ్రీ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదవనాలం, పెరిదేపి. నెల్లూరుజిల్లా.
బ్రాంచి: 7. పీనుమొదలివీధి. మదరాసు

ఏవిధమైన ఇత్తడి సామగ్రికైనా.....

ఇడ్లీపాత్రలు, పళ్లాలు, చెంబులు, గరిటెలు మొదలైన తిరుప్పూరు, కుంభకోణం సామగ్రి మద్రాసులో లోపుగాగాని చిల్లరగాగాని కావాలంటే
ఎ.పి.అరుణాచలం చెట్టియార్ అండ్ సన్స్,
165, సైనియవు నాయక్ వీధి (రెండస్ట్రీట్ గుడి సమీపమున)
మదరాసు